SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303854

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చందా వివరాలు

	ఏజంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
సంవత్సరం చందా	26-00	31-20
అర్ధ సంవత్సరం	13-00	15-60
మూడు మాసములు	6-50	7-80

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ సోమవారం 24-7-1972 Regd H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 112 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజు డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

సాధన భాస్కర్ లవణ్
అన్ని విధములైన ఉదరవ్యాధులకు
సాధన ఔషధాలయ - ఢాకా
లాహిరి : సాగర్ బాక్స్ బిల్డింగ్స్, హైదరాబాద్. (ఎ.పి.)

1972 డిశంబరులోగ గుప్త భూవసతులపై దేశమంతటా చట్టాలు

కుటుంబం వారీగా కమతాల విభజన: మేజర్లు ఓడియూనిట్‌గా పరిగణన: ముఖ్యమంత్రుల తుదినిర్ణయం

రెండు పంటల మాగాణికి	ఒకపంట మాగాణికి	మెట్ట లేక పండ్లతోటలు
10-18 ఎకరాలు	27 ఎకరాలు	54 ఎకరాలు

మిగులు భూములకు శిస్తులు లేదా కౌలురేట్లకు కొన్నిరెట్లు చొప్పున పరిహారం చెల్లింపు

న్యూఢిల్లి, జూలై 23: భూగరిష్ఠ పరిమితి సమస్యపై కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు నేడు తుదినిర్ణయం గైకొన్నాయి. భూగరిష్ఠ పరిమితులను అమలు జరపడానికి ఈ సంవత్సరాంతంలోగా దేశమంతటా కూడా చట్టాలను తీసుకొనివాలని అవి నిర్ణయించాయి.

భూగరిష్ఠ పరిమితి నీటిపారుదల సౌకర్యం వుంటే రెండు పంటలు వండే మాగాణి భూములకయితే 10 నుంచి 18 ఎకరాల వరకు, ఒక పంటవండే భూమి అయితే 27 ఎకరాల వరకు, మెట్టభూమి అయితే 54 ఎకరాల వరకు వుంటుంది. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని నిర్ణయించబడే యీ పరిమితులు 1971 జనవరి 24వ తేదీలోగా అమలులోకి వస్తాయి. కాంగ్రెసు పార్టీ 1971 జనవరి 24వ తన ఎన్నికల ప్రణాళికను ప్రచురించింది. తీవ్రమయిన భూసంస్కరణలను తీసుకొని రాగలమని ఆ ప్రణాళికలో పార్టీ ప్రజలకు హామీ ఇచ్చింది.

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలిఅహ్మద్ అధ్యక్షతన నేడిక్కడ జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో భూగరిష్ఠ పరిమితుల తుది స్వరూపంపై నిర్ణయం తీసుకున్నారు.

నిన్న జరిగిన కాంగ్రెసు కార్యవర్గం కాంగ్రెసు ముఖ్యమంత్రుల సమావేశంలో భూగరిష్ఠ పరిమితికి సంబంధించిన పెక్కు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది.

నేటి ముఖ్యమంత్రుల సమావేశంలో గైకొన్న నిర్ణయాలను శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ పత్రికల వారికి తెలియజేస్తూ, కుటుంబం యూనిట్‌అంటే భర్త, భార్య ముగ్గురు మైనరు పిల్లలని స్పష్టం చేశారు. కుటుంబంలోని మేజర్ పిల్లలను విడి యూనిట్‌గాను పరిగణిస్తార్న. గరిష్ఠ పరిమితి చట్టాలను అమల, జరిపే టప్పుడు మత సంబంధమయిన విషక్ష చూపించడం జరగదు.

తేయాకు, కాఫీ, రబ్బరు, యాలకులు తోటలను గరిష్ఠ పరిమితి చట్టం నుంచి మినహాయించినట్లు శ్రీ అహ్మద్ తెలియజేశారు.

పండ్లతోటలను మెట్టభూమిగా పరిగణించి 54 ఎకరాల గరిష్ఠ పరిమితిని నిర్ణయిస్తారు.

ఈ సమావేశానికి దాదాపు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ అన్నా సాహెబ్‌షిండెలు హాజరయినారు.

గరిష్ఠ పరిమితులు కుటుంబం నిర్వచనం, భూముల వర్గీకరణ మినహాయింపులు నష్ట పరిహారం మొదలయిన అంశాల గురించి నేడు చర్చ జరిగిందని ఈ చర్చ నిర్మొహమాటంగా స్వేచ్ఛగా జరిగినట్లు చెప్పడానికి తాను సంతోషిస్తున్నానని శ్రీ అహ్మద్ తెలిపారు.

తమ సిఫారసులకు సంబంధించినంత వరకు స్థూలంగా సమిష్టి అభిప్రాయం వ్యక్త మవడమే కాకుండా దాదాపు ఏకగ్రీవమయిన అంగీకారం కుదిరినదని ఆయన అన్నారు.

గరిష్ఠ పరిమితి స్థాయి విషయంలో మూడు తరగతులు వుంటాయని చెప్పారు.

1 మొదటిది ప్రథమశ్రేణిభూమి. శాశ్వత నీటిపారుదల సదుపాయం కలిగి పాలుకురెండు పంటలు పండగల భూములు ప్రయివేటు, లేదా ప్రభుత్వ జలాధారాల క్రింద సాగయినప్పటికీ—భూసారం, భూమి వర్గీకరణ మొదలయిన వాటినిబట్టి గరిష్ఠ పరిమితిని 10 నుంచి 18 ఎకరాలలోపు నిర్ణయిస్తారు. ప్రయివేటు జలాధారాల క్రింద సాగయ్యే భూముల విషయంలో 18 ఎకరాల గరిష్ఠ పరిమితి మించకుండా 1:1.25 నిష్పత్తిలో అదనపు విస్తీర్ణానికి అనుమతిస్తారు. అంటే అప్పటి జలాధారం క్రింద సాగయ్యే ఒక ఎకరం భూమిని ప్రయివేటు జలాధారం క్రింద సాగయ్యే 1.25 ఎకరాల భూమితో సమానంగా పరిగణిస్తారు. అయితే చెరువుల క్రింద బావుల క్రింద సాగయ్యే భూములను, గొట్టపు బావుల క్రిందసాగయ్యే భూములతో సమంగా పరిగణించాలా లేదా అన్న విషయాన్ని రాష్ట్రాలు నిర్ణయించుకొంటాయి.

2 సాలుకు ఒక పంటకు నీటిపారుదల సదుపాయం కల్గిన భూములను రెండవ తరగతి భూములుగా లెక్కిస్తారు. ఈ భూముల విషయంలో గరిష్ఠ పరిమితి 27 ఎకరాలు వుంటుంది.

3 మెట్టభూములు మూడవ తరగతి భూముల క్రిందకు వస్తాయి. వీటికి సంబంధించి గరిష్ఠ పరిమితి 54 ఎకరాలుగా వుంటుంది.

కుటుంబం నిర్వచనం

గరిష్ఠ పరిమితిని నర్తింపజేసే విషయంలో ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించే సందర్భంలో కుటుంబం అంటే భర్త, భార్య, ముగ్గురు మైనర్ పిల్లలని అర్థమని శ్రీ అహ్మద్ తెలిపారు.

కుటుంబ సభ్యులు యీ అయిదుగురికి మించి ఉన్నట్లయితే అదనంగావున్న ప్రతి ఒక్కరి విషయంలో అదనపు భూమిని కలిగి వుండడానికి అనుమతిస్తారు. అయితే మొత్తం మీద అలాంటి పెద్దకుటుంబానికి వుండే భూమి అయిదుగురు సభ్యుల కుటుంబానికి నిర్ణయించిన గరిష్ఠ పరిమితికి రెండింతలు మించి వుండరూడదు. కుటుంబంలోని మేజర్ కొడుకులను ప్రత్యేకమయినయూనిట్‌లుగా పరిగణిస్తారు.

మినహాయింపులు

తేయాకు, కాఫీ యాలకులు రబ్బరు తోటలు ఈ గరిష్ఠ పరిమితి క్రిందకు రావు. పండ్లతోటలను మెట్టభూమిగా పరిగణించి 54 ఎకరాల పరిమితిని నిర్ణయిస్తారు. ఈ తోటలను నరికివేయడానికి ఏ మాత్రం అనుమతించబోరు.

దేవాదాయ, ధర్మాదాయ సంస్థలు ప్రజోపయోగానికి ఉద్దేశించినట్టి పరిసరాలయితే అలాంటి సంస్థలను భూగరిష్ఠ పరిమితి నుంచి మినహాయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు వుంటుంది.

గోశాలలు, ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాలు మొదలయిన వాటి విషయంలో మినహాయింపుల గురించి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖతో సంప్రదించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటాయి.

నష్టపరిహారం సమస్య

మిగులు భూమికి నష్ట పరిహారం చెల్లించే సమస్యపై ముఖ్యమంత్రుల సభ మూలంగా క్రింది విధంగా నిర్ణయించినట్లు శ్రీ అహ్మద్ తెలిపారు. మిగులు భూములకు చెల్లించవలసిన నష్ట పరిహారాన్ని ఆ మిగులు భూములు కౌలుకు చేయబడేవారి నుంచి వసూలు చేయాలని అంగీకరించారు. నష్ట పరిహారం మార్కెట్ విలువకు సంబంధించి వుండరాదు. అది అంచెలవారీ పద్ధతి ప్రాతిపదికగా వుండాలి. దీనిని రాష్ట్రాల నిర్ణయానికి వదలివేశారు. అయితే ఈ విషయంలో కేంద్రం ఆర్థిక సహాయాన్ని రాష్ట్రాలు ఆశించకూడదు.

ఉదాహరణకు—పరిహారం మొత్తాలు, భూమి శిస్తుకు కొన్నిరెట్లుగాను లేదా కౌలు రేట్లకు కొన్ని రెట్లుగాను నిర్ణయించవచ్చు.

గరిష్ఠ కమతాల చట్టాలు అమలు తేదీ 1971 జనవరి 24 లోపుగా వుండాలని ముఖ్యమంత్రులు నిర్ణయించారు. "అంతకు ముందు తేదీ నుంచి అమలుకు కొన్ని రాష్ట్రాలు ఉద్దేశిస్తే, అందుకు అభ్యంతరం వుండదు" అని కూడా మంత్రి శ్రీ అహ్మద్ చెప్పారు.

దీపూరు, మధ్యప్రదేశ్‌లు ఈ మధ్యనే గరిష్ఠభూవసతుల చట్టాలు చేశాయి. ఈ రాష్ట్రాలతో సహా అన్ని రాష్ట్రాలు 1972 డిశంబరు లోగా ఇప్పటి నిర్ణయాల ప్రకారం చట్టాలు పూర్తి చేయవలసి వుంటుందని కూడా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిస్పృహంగా అంగీకరించారు.

ఒక ప్రశ్నకు మంత్రి శ్రీ అహ్మద్ సమాధానమిస్తూ ఈ చట్టాల అమలువల్ల ఎంత మిగులు భూమి లభించగలదనేది ఈ సంవత్సరాంతంలోగా రాష్ట్రాలు తెలియజేయవలసి వుంటుందన్నారు.

ఈ మిగులు భూములను ఇప్పటివంపిణీ పద్ధతులలోనే అంటే షెడ్యూల్ కులాలకు తెగలకు, వ్యవసాయ కూలీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ కేటాయింపులు చేస్తారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీమతి జయలలిత సహకారదోరణిలో కలదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ అహ్మద్ చెప్పారు. తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి ముఖ్యమంత్రుల సమావేశంలో మాట్లాడుతూ తమ రాష్ట్రంలోని ప్రస్తుత భూగరిష్ఠ పరిమితుల చట్టం కింద పెద్ద కుటుంబం 40 ఎకరాలు గరిష్ఠ భూమి కలిగి ఉండడానికి అనుమతించబడిందని, తాను అఖిల భారత దృక్పథానికి అనుగుణంగా, మేజర్లు ఓడియూనిట్‌గా పరిగణించి కుటుంబం అంటే భర్త, భార్య, ముగ్గురు మైనర్ పిల్లలని అర్థమని తెలిపారు.

నేటి సమావేశానికి ఇరువురు సంబంధించి కేంద్ర, రాష్ట్రశాఖల మంత్రులు, అధికారులు హాజరయ్యారు. గిరిజనాభివృద్ధికి, అస్పృశ్యతా నిర్మూలనకు సూతన వ్యూహం, జటవ సంబంధ ప్రకారాలకో సాంఘిక సంక్షేమం, సాంఘిక భద్రత కార్యక్రమాలు అమలులో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల నిర్వహించవలసిన పాత్రలు చర్చనీయాంశాలుగా ఉన్నాయి.

భూటాన్ రాజు దోర్జి భౌతికకాయం దేశ రాజధానికి చేరిక

తింపు(భూటాన్), జూలై 23: భూటాన్ రాజు జిగ్మే దోర్జి భౌతికకాయాన్ని నేడు ఇక్కడకు విమానంలో తీసుకువచ్చారు. దీనికి కనీసం సంతాపం పాటించే 49 రోజులు ప్రజల సందర్శనార్థం రాజ మర్యాదలతో భద్రపరుస్తారు.

స్వర్గీయ దోర్జి వయస్సు 43 సంవత్సరాలు. ఆయన మొన్న శుక్రవారంనాడు నైరోబీలో గుండెపోటుతో మరణించారు.

భూటానీల ఆచారాలను అనుసరించి కనీసం 49 రోజులపాటు సంతాపం పాటించవలసి వుంటుందని భూటాన్ ఆర్థిక మంత్రి దాస్రిచోగ్యాల్ తెల్పారు.

రాజు మృత దేహాన్ని హిమాలయ ప్రాంతాలలో వాడే కొన్ని మందులు పూసి, పరిరక్షించడం జరుగుతుందని, ఈ మందులలో సైంధవ లవణం కలుస్తుందని శ్రీ దోర్జి తోపాటు నైరోబీ వెళ్లి, కలకత్తా తిరిగి వచ్చిన భారతీయ డాక్టరు ఒకరు చెప్పారు.

స్వర్గీయదోర్జి భౌతికకాయాన్ని ఇక్కడ తింపు నది ఒడ్డున రాజ కుటుంబానికి చెందిన కుటీరంలో వుంచుతారు.

భారతదేశంలో మూడురోజులపాటు సంతాపం ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 23: భూటాన్‌రాజు జిగ్మేదోర్జి ఎట్టి గౌరవసూచకంగా దేశమంతటా మూడురోజులపాటు సంతాప దినాలుగా పరిగణించాలని భారత ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసింది.

షేక్ ముజిబ్‌కు అస్వస్థత

ఢాకా, జూలై 23: బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ ముజిబుర్ రహ్మాన్ మూత్రకోశ వ్యాధితో బాధపడుతున్నట్లు ఆయన సొంత వైద్యుడు నేడు తెల్పారు.

పాత్రి కడుపులో నొప్పితో ఆస్పత్రిలో ఆసుపత్రిలో చేరారు. శస్త్ర వైద్యం చేయించుకోవలసిందిగా సలహా ఇవ్వబడింది.

అస్పృశ్యతా నిర్మూలనకు సంఘ సేవకుల సమీకరణ

రాష్ట్రాల సంక్షేమ శాఖామంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీ నూరుల్ హసన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 23: అస్పృశ్యతా నిర్మూలనలోనూ, అభివృద్ధి కృషి ఫలితాలను వెనుకబడినవర్గాల వారికి అందజేయడంలోనూ సహాయ సహకారాలు స్వచ్ఛందంగా పనిచేసే సంఘ సేవకులను, ప్రత్యేకించి మహిళా కార్యకర్తలను పూర్తిగా సమీకరించాలని కేంద్ర విద్యా, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు విజ్ఞప్తి చేశారు.

అస్పృశ్యతను రాజ్యాంగం నిషేధించినప్పటికీ, దాని నిర్మూలనకు సరైన పరిగణిస్తూ చర్యలు చేపట్టినప్పటికీ, ఈనాటికి దేశంలో అస్పృశ్యత ఆచరణలో ఉండటం దురదృష్టకరమని కూడా శ్రీ హసన్ నేడు ఇక్కడ రాష్ట్రాల వెనుకబడిన తరగతుల, సాంఘిక సంక్షేమ శాఖల మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

అస్పృశ్యతను, సమాజంలో బలహీన వర్గాల వారి వెనుకబడినతనాన్ని తొలగించేందుకు సూతన వ్యూహాన్ని రూపొందించుకోవాలని ఆయన సూచించారు.

కొన్ని రాష్ట్రాలలో వెనుకబడినవర్గాల వారి సాంఘిక భద్రత, సంక్షేమాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వ స్థాయిలో ఏర్పడ్డ శాఖకు పరిమితం కాక, వివిధ శాఖల మధ్య సంపర్కం అయ్యేందుకు శ్రీ హసన్ విచారం వ్యక్తంచేస్తూ, సాధించిన ప్రగతి సంతృప్తికరంగా లేక పోవడానికి ఇది ఒక కారణమన్నారు.

వివిధ శాఖలలో సమన్వయ సంఘాలను ఏర్పాటుచేసి, ఈ ఇబ్బందిని తొలగించబోవాలని ఆయన సూచించారు.

నేటి సమావేశానికి ఇరువురు సంబంధించి కేంద్ర, రాష్ట్రశాఖల మంత్రులు, అధికారులు హాజరయ్యారు. గిరిజనాభివృద్ధికి, అస్పృశ్యతా నిర్మూలనకు సూతన వ్యూహం, జటవ సంబంధ ప్రకారాలకో సాంఘిక సంక్షేమం, సాంఘిక భద్రత కార్యక్రమాలు అమలులో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల నిర్వహించవలసిన పాత్రలు చర్చనీయాంశాలుగా ఉన్నాయి.

భారత ఉపఖండం పరిస్థితి: పశ్చిమ ఆఫ్రికా దేశాలలో పూర్తి అవగాహన

విదేశీయాత్ర పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన శ్రీ స్వరన్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 23: పశ్చిమాఫ్రికాలోని అన్ని దేశాలలోను, ఈజిప్ట్ లోను, భారత ఉపఖండంలోని పరిస్థితికి సంబంధించిన కొలిక అంశాలపట్ల పూర్తి అవగాహన వున్నదని, స్వతంత్ర, సర్వసత్తాక ప్రతిపత్తిగల రాజ్యంగా బంగ్లాదేశ్ అవతరించినదన్న వాస్తవాన్ని ఆ దేశాలవారు గుర్తించాలని భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ నేడిక్కడ ప్రకటించారు.

బ్రిటన్, పోలెండ్, ఈజిప్ట్, పశ్చిమాఫ్రికా దేశాలలో 18 రోజులపాటు పర్యటించి నేడిక్కడకు వచ్చిన శ్రీ స్వరన్‌సింగ్ పాలం విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆయా దేశాలు బంగ్లాదేశ్ వాస్తవాన్ని గుర్తించాయని, గుర్తింపునకు ఇదమిత్థమయిన రూపం ఇవ్వడానికి అట్టేకాలం పట్టక పోవచ్చునని అన్నారు.

శ్రీ స్వరన్‌సింగ్ పశ్చిమాఫ్రికాలో సెనెగల్, లైబీరియా, సియారాలియోన్, గినీ, నైజీరియాలను సందర్శించారు. నిన్న కయిరోలో అగారు. ఈ అన్నిదేశాలలోను ఆయా దేశాల అధ్యక్షులతోను, ప్రధాన మంత్రులతోను, విదేశాంగ మంత్రులతోను, అంతర్జాతీయ పరిస్థితి గురించి, ముఖ్యంగా భారత ఉపఖండం పరిస్థితి గురించి దైనందిన సంబంధాల గురించి శ్రీ స్వరన్‌సింగ్ పరిశీలనలు జరిపారు.

భారత ఉపఖండంలోని కొత్త రాజకీయ పరిస్థితిని, సిమ్లా అధినాయక సమావేశం ప్రభావాన్ని అనుకూల పరిణామంగా ఈ దేశాలవారు మదింపు చేశారని ఆయన అన్నారు.

పశ్చిమాసియాలో పరిస్థితి గందరగోళంగానే వున్నదని ఆయన చెప్పారు. క్లిష్టమయిన సమస్యలను కూడా రాజీ పద్ధతుల ద్వారా తమలో తామే పరిష్కరించుకోవడం సాధ్యమేనన్న విశ్వాసం ఆఫ్రికన్ రాజ్యాలలో కలుగడానికి అనుకూలమయిన వాతావరణాన్ని ఆఫ్రికా సమైక్యతా సంస్థ గత సమావేశం సృష్టించినదని ఆఫ్రికా పరిస్థితి గురించి మాట్లాడుతూ ఆయన చెప్పారు.

భారత్ సన్నిహిత మిత్రుని కోల్పోయింది: దోర్జి మృతికి సంతాపం

జిగ్మేదోర్జి మృతితో భూటాన్‌కు తీరని నష్టం వాటిల్లినదని, భారతదేశం ఒక సన్నిహిత మిత్రుని కోల్పోయినదని శ్రీ స్వరన్ సింగ్ ప్రకటించారు.

భూటాన్ రాజు మృతి వార్త తనకు దిగ్భ్రాంతిని కల్గించినదని ఆయన అన్నారు.

ప్రాంతీయీకరణపై డిసెంబర్ ఒప్పందం: తెలంగాణా ఉద్యోగుల కట్టుబాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 23: "ముఖ్యమంత్రి సమక్షంలో గత డిశంబర్‌లో ఆంధ్ర తెలంగాణా ఉద్యోగుల సంఘాల వారు ప్రాంతీయీకరణ విషయంలో ఒప్పుకున్న సూత్రాలకు మేము యీనాటికీ కట్టుబడే వున్నాము. ప్రభుత్వం దాన్ని త్వరగా అమలు చేయాలనే కోరుకున్నాము" అని తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల ప్రాంతీయీకరణ ప్రతిపాదనల గూర్చి నేటి ఉదయం వియోమ్మా సూర్‌కోట్‌లో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తెలియజేశారు.

తమ సంఘంలో అరవై వేల మంది సభ్యులు వున్నారని, తెలంగాణా ఉద్యోగులు ఉద్యోగాల నియామకంలో పై ఉద్యోగాలు యివ్వడంలో వారికి రావలసిన నాటా వారికి యిమ్మంటున్నాము తప్ప, తాము ప్రత్యేకత ఏమీ కోరడం లేదని శ్రీ రామకృష్ణారెడ్డి చెప్పారు. తెలంగాణాలో పని చేస్తున్న ఆంధ్రప్రాంతంవారిని ప్రభుత్వం యింకా ఆంధ్రప్రాంతానికి తరలించక పోవడం తెలంగాణా వారికి జరుగుతున్న న్యాయానికి లటంకంగా వున్నదన్నారు. వారు స్వచ్ఛందంగా ఆ ప్రాంతానికి వెళ్ళిపోతామని కోరుతున్నా, ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి కూడా ఎందుకు అమలు చేయడం లేదని అయన ప్రశ్నించారు.

తెలంగాణాలో ఆంధ్రప్రాంతంవారు సరిపోలు నుంచి 12 వేల వరకే వుంటారని ఆంధ్రలో నాన్‌గెజిటెడ్ ఉద్యోగులెవరూ తెలంగాణావారు లేరని, ఒక నందమంది గెజిటెడ్ అధికారులు వున్నారని శ్రీ రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆంధ్రప్రాంతానికి పంపించమని 338 మంది దరఖాస్తులు పెట్టినా 233 మందినే పంపి, మిగిలిన ఎందుకు అవు చేశారని శ్రీ రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని అడిగారు. ఈ సంవత్సరం జనవరి 3వ తేదీన ఆదేశం స్వచ్ఛందంగా అడిగిన వారిని మాత్రమే పంపిస్తామని ప్రభుత్వం ఉత్తర్వు చేసివున్నదని, ఉభయ ప్రాంతాల సంఘాలు నిబంధి ప్రాంతీయీకరణకు అంగీకరించి ఏడు సూత్రాలు అవుతున్న, ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదని శ్రీ రామకృష్ణారావు ప్రశ్నిస్తున్నారు. ముఖ్య

(మిగత 5 వ పేజీలో)

శ్రీ ధర్-శ్రీ పాయ్ కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకరణ

న్యూఢిల్లీ, జూలై 23: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేటి ఉదయం రాష్ట్రపతి భవన్‌లో కేంద్రంలో కొత్త మంత్రులుగా నియమితులైన శ్రీ డి. పి. ధర్, శ్రీ టి. ఎ. పాయ్‌లచే అధికార ప్రమాణస్వీకారంచేయించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మంత్రులు శ్రీయుతులు జగ్‌జీవన్‌రాం, ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్, సుబ్రహ్మణ్యం, గోఖ్లే, మోహనకుమారమంగళం, ఉమాశంకర్ దీక్షిత్ ఈ ఉత్సవానికి హాజరైనారు.

అధికార ప్రమాణ స్వీకరణ తర్వాత కొత్త మంత్రులకు రాష్ట్రపతి తేనీరు యివ్వడం సాంప్రదాయం. కాని భూటాన్ రాజు మరణం కారణంగా ఈ రోజున ఈ సాంప్రదాయాన్ని పాటించడం జరగలేదు

—:o:—

ఇంటర్మీడియెట్ అడ్మిషనులు జూలై 31 లోగా పూర్తి

హైదరాబాద్, జూలై 23: వర్తమాన విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలోకి అడ్మిషనులు జూలై 31 వాటికి పూర్తి కావాలని, ఆ తరువాత బోర్డు వారి ముందు ఆమోదం లేనిదే ఎవరిని చేర్చుకోరాదని ఆంధ్రప్రదేశ్‌లోని డిగ్రీ కళాశాలల, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు ఇంటర్మీడియెట్ విద్యాబోర్డు కార్యదర్శి తెలియజేశారు.

—:o:—

26 వ తేదీన హైదరాబాదుకు ప్రధానమంత్రి రాక

హైదరాబాద్, జూలై 23: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి 26వ తేదీ ఉదయం 10 గం.లకు ఢిల్లీ నుంచి విమానం మీద హైదరాబాద్ వస్తారు.

వరంగల్‌లో టూరిస్టు అతిథి గృహనిర్మాణం

—రు 5 లక్షల వ్యయంతో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 23: వరంగల్‌లో అయిదు లక్షల రూపాయల వ్యయంతో టూరిస్టు అతిథి గృహం నిర్మాణం చేయ సంకల్పించారు. కేంద్ర ప్రభుత్వ టూరిజం శాఖవారు యీ డబ్బు సమకూర్చుతారు.

వరంగల్‌లో ఈ టూరిస్టు అతిథి గృహం నిర్మించదలచిన స్థలాన్ని రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి డా. దేవేందరరావు సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ వాసుదేవరావు వరంగల్ జిల్లా కలెక్టరు శ్రీ కె. మాధవరావులు వెంటరాగా సందర్శించారు.

వరంగల్ పట్టణంలో పెద్దమ్మగడ్డమధ్యగల పాలిజన వాసిని మంత్రి సందర్శించారు. అక్కడ నూరు యిండ్లు నిర్మించారు. అక్కడి స్థానిక గ్రంథాలయాన్ని మంత్రి డా. దేవేందరరావు సందర్శించారు.

—:o:—

కలకత్తా, జూలై 23: పశ్చిమ బెంగాల్‌లో అయిదు చిన్నతరహా ఉక్కు ప్రాజెక్టులు నెలకొల్పే ప్రతిపాదనలు కేంద్రం పరిశీలిస్తున్నట్టు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ తరుణకాంతి ఘోష్ చెప్పారు.

యక్షగాన వాచస్పతి పోలాలి శంకర నారాయణశాస్త్రి మృతి

మంగుళూరు, జూలై 23: "యక్షగాన వాచస్పతి" బిరుదాంకితులు శ్రీ పోలాలి శంకర నారాయణశాస్త్రి దిన్న తమ స్వగ్రామం యెయ్యాడిలో తమ 75 వ జన్మదినోత్సవాన్ని స్వగృహంలో రాంధర్మం చెందారు.

ఆయనకు భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

శ్రీ శాస్త్రి నడు దశాబ్దాలపాటు యక్షగాన ప్రచారంలో ప్రసిద్ధి గాంచారు. మైసూరు కోస్తా జిల్లాలలో ఈ ప్రదర్శనలు చాలా ప్రజాదరణ పొందాయి. 1930లో బళ్లారిలో జరిగిన యక్షగాన మహా సమ్మేళనం ఆయనకు "యక్షగాన వాచస్పతి" బిరుదం ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదారులు - భవనములు)

చిరు టెండరు నోటీసు నెం 3/72—73 తేది 10—7—72

ది. 29—8—72 వ తేది సాయంత్రము గం. 3—30 వి. వరకు ప్రజాపనుల శాఖ (రహదారులు—భవనములు) లో నమోదు కాబడిన ఈ క్రింద పేర్కొనబడిన అర్హతలు గల తరగతుల గుత్తదారు (కంట్రాక్టర్లు) నుండి యీ దిగువ సుదహరించిన పనులకు సీలువేసిన టెండర్లు స్వీకరింపబడును. టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు (టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పనిదినములలోను తిరిగి చెల్లించబడదు.) ఎగ్జిక్యూటివ్ యింజనీరు (రహదారులు—భవనములు) కార్యాలయ "III rd Other Remittance" పద్దు జమకట్టిన చలానాతో మరియు ది: 11—8—72 వ తేది లోపుగా సూపరింటెండింగు యింజనీరు, ప్రజాపనులశాఖ (రహదారులు—భవనములు) ఏలూరు నర్సీలు, ఏలూరులకు చేరునట్లుగా పంపుకొనవలెను.

టెండరు షెడ్యూళ్ళు ది: 16—8—72 నుండి ది: 26—8—72 వ తేది పాయింత్రము 5 గంటలు వరకు కార్యాలయము పనివేళలు దినములలో మాత్రమే యివ్వబడును. టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు.

ఇతర శాఖలలో 1 నుండి III వ తరగతివరకు నమోదుకాబడినచో టెండరు షెడ్యూళ్ళు కావలసిన గుత్తదార్లు (కంట్రాక్టర్లు) తమ నమోదు పత్రములను చలానాతో మరియు దరఖాస్తులకు జతపర్చి పంపుకొనవలెను. ఇందులకు భిన్నమైనచో టెండరు షెడ్యూళ్ళు యివ్వబడవు.

పని నెం. 1	పని వివరములు 2	షెడ్యూళ్ళ ఖరీదు 3	షెడ్యూళ్ళకు ఖరీదు 4	ప్రభుత్వ ధరావతు 5	పని పూర్తి చేయుటకు కాలపరిమితి 6	టెండరు స్వీకరించు తేదీ 7
1.	పర్వతపురము—అత్యారావు పేట రోడ్డు కి. మీ. 60.40 నుండి 80.19 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	ఏలూరు	రూ. 63	రూ. 3700	9 నెలలు	1 నుండి III వరకు
2.	—డిటో—కి. మీ. 101.00 నుండి కి. మీ. 115.00 వరకు.	ఏలూరు	63	5000	9 నెలలు	డిటో
3.	ఏలూరు—గుండుగొలను — కొప్పూరు రోడ్డు కి.మీ. 3.00 నుండి 15.40 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	ఏలూరు	63	7300	9 నెలలు	డిటో
4.	ఏలూరు — గుండుగొలను—కొప్పూరు రోడ్డు కి.మీ.15.40 నుండి 31.00 వరకు ఎమర్జెంటు మరమ్మతులు చేయుట.	ఏలూరు	63	4100	9 నెలలు	డిటో
5.	ఏలూరు — గుండుగొలను—కొప్పూరు రోడ్డు కి.మీ.75.00 నుండి 83.121 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	ఏలూరు	63	5400	9 నెలలు	డిటో
6.	మార్టేరు—ప్రక్కిలంక రోడ్డు కి. మీ. 48.775 నుండి 62.60 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	ఏలూరు	63	7550	9 నెలలు	డిటో
7.	నిడమర్రు — చివనుండ్రకొలను రోడ్డు కి. మీ. 3.200 నుండి 6.560 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	స్పెషలు డివిజను భీమవరం	63	3200	9 నెలలు	డిటో
8.	కౌతవరము — నిడుమోలు — ఏలూరురోడ్డు కి. మీ. 0.00 నుండి 5.689 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	చింతల పూడి (కృష్ణా)	63	9200	9 నెలలు	డిటో
9.	గుంటూరు—అమరావతి రోడ్డు కి. మీ. 10.00 నుండి 26.00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	గుంటూరు	63	2600	9 నెలలు	డిటో
10.	గుంటూరు — పీరాల రోడ్డు కి. మీ. 14.00 నుండి 17.60 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	గుంటూరు	63	3300	9 నెలలు	డిటో
11.	పత్తెనవల్లి—అమరావతి రోడ్డు కి.మీ. 0.00 నుండి 6.00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	స్పెషలు డివిజను నరసరావు పేట	63	5200	9 నెలలు	డిటో
12.	రాజమండ్రి దివ్య రైలు క్రాస్—రోడ్డు వంతెనకు అప్రోచ్ రోడ్డు నిర్మించుట. సబ్ వర్కు: స్టేడియం రోడ్డును రాజవీధి జంక్షన్ నుండి పుష్కరక్షేత్రము రోడ్డు జంక్షన్ మునిసిపల్ లిమిట్సువరకు ఎత్తుచేసి లభివృద్ధి చేయుట	స్పెషల్ డివిజన్ రాజమండ్రి	63	6500	9 నెలలు	డిటో
13.	భీమవరము — ఏలూరుపాడు రోడ్డు కి. మీ. 4.60 నుండి 18.40 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	స్పెషలు డివిజన్ భీమవరము	63	4200	9 నెలలు	డిటో
14.	భీమవరము—పాలకొల్లు రోడ్డు కి.మీ. 16.60 నుండి 22.810 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	డిటో	63	4500	9 నెలలు	డిటో
15.	అత్తిలి— భీమవరము రోడ్డు కి. మీ. 1—00 నుండి 4.828 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	డిటో	63	5750	12 నెలలు	డిటో
16.	పోలవరము — కొయ్యలగూడెం రోడ్డు కి. మీ. 0.00 నుండి 24 00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	ఏలూరు	63	9200	12 నెలలు	డిటో
17.	పశ్చిమ గోదావరిజిల్లా —చింతలపూడిలో 30 పడకల ఆసుపత్రి భవనము నిర్మించుట.	ఏలూరు	63	5900	12 నెలలు	డిటో
18.	గుంటూరు—అమరావతి రోడ్డు మంగళగిరి వరకు తాడికొండ రాయపూడిల మీదుగా 13.66 కి.మీ. నుండి అభివృద్ధి చేయుట. సబ్‌వర్కు: గుంటూరు—అమరావతిరోడ్డును తాడికొండ వరకు కి.మీ. 13.66 నుండి 17.10 వరకు అభివృద్ధి చేయుట.	గుంటూరు	63	3600	12 నెలలు	డిటో
19.	—డిటో— సబ్‌వర్కు: తాడికొండ—రాయపూడిరోడ్డు కి.మీ.0.00 నుండి 8.00 వరకు అభివృద్ధిచేయుట.	గుంటూరు	63	3200	12 నెలలు	డిటో
20.	—డిటో— సబ్‌వర్కు: తాడికొండ—రాయపూడిరోడ్డు కి. మీ. 8—00 నుండి 14.00 వరకు అభివృద్ధి చేయుట.	గుంటూరు	63	9500	12 నెలలు	డిటో
21.	—డిటో— సబ్‌వర్కు: మంగళగిరి—రాయపూడి రోడ్డు కి. మీ. 1.00 నుండి 7.00 వరకు అభివృద్ధి చేయుట.	గుంటూరు	63	6300	12 నెలలు	డిటో
22.	—డిటో— సబ్‌వర్కు: మంగళగిరి—రాయపూడి రోడు కి. మీ. 7.00 నుండి 12.80 వరకు అభివృద్ధి చేయుట.	గుంటూరు	63	6600	12 నెలలు	డిటో
23.	గుంటూరు—అమరావతి రోడ్డును మంగళగిరి వరకు, తాడికొండ రాయపూడిల మీదుగా 13.66 కి.మీ. నుండి అభివృద్ధిచేయుట. సబ్‌వర్కు: మంగళగిరి—రాయపూడి రోడు కి. మీ. 12.80 నుండి 15.60 వరకు అభివృద్ధి చేయుట.	గుంటూరు	63	7000	12 నెలలు	డిటో
24.	చేబ్రోలు — చేవులపల్లి రోడ్డు కి.మీ. 0.00 నుండి 11.320 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	ఏలూరు	63	5400	9 నెలలు	డిటో
25.	దమ్మెన్నపు—లంకలకోడేరురోడ్డు తణుకు — ఉండ్రాజవరముల మధ్య కి. మీ. 6.420 నుండి 11.278 వరకు సిమెంటు కాంక్రీటు చేయుట. సబ్‌వర్కు: కి.మీ. 9.20 నుండి కి. మీ. 11.278 వరకు.	స్పెషలు డివిజన్ భీమవరం	53	10500	12 నెలలు	డిటో
26.	ఏలూరు — గుండుగొలను — కొప్పూరురోడ్డు కి.మీ.50.00 నుండి 55.00 వరకు ప్రత్యేక మరమ్మతులు చేయుట.	ఏలూరు	63	8300	9 నెలలు	డిటో
27.	గుంటూరు — హనుమాన్‌పాలెం కూడారిలో మైలు 17/1 మరియు 19/8 వద్దనున్న రెండు హీనమైన వంతెనలు పునర్నిర్మాణము చేయుట.	గుంటూరు	105	5600	12 నెలలు	1 నుండి III వరకు

(సం) పి. వెంకన్న,
సూపరింటెండింగు యింజనీరు.
రాష్ట్ర రహదారులు—భవనములు శాఖ ఏలూరు. (ప. గో. జిల్లా.)

SCI
The Shipping Corporation Of India Ltd.
స్టీల్‌క్రెట్ హౌస్, దిసా వాచా రోడ్డు, బొంబాయి-20

ఎస్. ఎస్. "మెహమ్మది"
మద్రాసు / పోర్టు బ్లయిర్
పై నౌక మద్రాసు నుండి పోర్టు బ్లయిర్ కు 26-7-1972 తేదీ సా॥ 4 గంటలకు బయలుదేరును.
నౌకలో ఎక్కు ఏర్పాట్లు తేది 26—7—72 మ॥ 1 గం॥కు ప్రారంభమగును.
ఏజెంట్లు :
మె॥ కె.పి.వి. షేక్ మహమ్మద్ రౌథర్ & కం. (ప్రై.) లి॥
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి

ఎస్. వి. యూనివర్సిటీ కాంపస్ తిరుపతి యందు ఈ క్రింద వివరించిన పనులు చేయుటకు తేదీ 1972 ఆగస్టు 11 వ తేదీ శుక్రవారం సా. 3 గంటలకు లోపుగా తమకు సీలువేసిన టెండర్లు డ్రాప్ బాక్సులో చేరునట్లు దాఖలు చేయవలసినదిగా రిజిస్ట్రారువారిచే అనుభవధరులైన సివిల్ కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి. ఈ టెండర్లు అదే దినము సా. 3—05 గంటలకు తెరువబడును.

పని పేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు షెడ్యూలు ఖరీదు ఇ.ఎం.డి. (తిరుగురాదు)		పని పూర్తి కావలసిన కాలపరిమితి
హాస్టల్—గ్రాడ్యుయేట్ విద్యార్థులకు హాస్టల్ నిర్మాణము	రు. 269000	20	రు 6740	తొమ్మిది నెలలు

ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము క్రింద బ్యాంక్ గ్యారంటీలు, తెక్కులు అందుకొనబడి యుండగా, అవి గమనింపబడవు. ఇతర వివరములు కావలసినయెడల, వానిని, యీ క్రింది సంతకముదారుని ద్వారా పని దినములలో, ఆఫీసు పని వేళలో పొందవచ్చును.

(సం) ఎం. కె. రామకృష్ణన్
రిజిస్ట్రార్.

జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరువారి కార్యాలయము, గుంటూరు

పి. నెం. 8/72-73 తేది 17-7-72

టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొనబడిన కుటుంబ నియంత్రణ భవనముల నిర్మాణమునకు సీలువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు—2 జిల్లా పరిషత్ వారిచే కోరుబడుచున్నవి. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు రోజు తేది 5—8—72 సాయంకాలము 3 గంటలు. అదే రోజున 3—30 గంటలకు అప్పటికి హాజరు అయిన టెండరు దార్ల సమక్షమున తెరువబడును. షెడ్యూలు ఫారములు తేది 2—8—72 నుండి 4—8—72 వరకు పని కార్యాలయము పని చేయు కాలములో పని చేయు సమయములందు, అందు నిమిత్తమై నిర్ణయించబడిన రుసుము (తిరిగి వాపసు యివ్వబడదు) చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొన వచ్చును.

క్ర.సం.	పని పేరు	షెడ్యూలు ఫారం ఖరీదు	సెల్సు టాక్సు	ప్రభుత్వ ధరావతు	పనిపూర్తి చేయవలసిన సమయము	టెండరు స్వీకరించు తేదీ
1.	2.	3.	4.	5.	6.	7.
1.	పెద్దపులిచర్లలో సబ్ సెంటరు భవన నిర్మాణము.	రూ. పై. 10—00	రూ. పై. 0—50	రూ. 500/—	5 నెలలు	ఎల్. ఎస్ మరియు రేటెడ్
2.	విజాయట్టులో మిడ్‌వైఫ్ & కంప్యూటరు జంట వసతి గృహనిర్మాణము.	10—00	0—50	463/—	"	"
3.	నిజాయట్టులో హెచ్ ఇ ఓ. ఎస్. ఎమ్ లకు జంట వసతి గృహనిర్మాణము.	10—00	0—50	463/—	"	"
4.	విజాయట్టులో మెడికల్ ఆఫీసరు వారి వసతి గృహ నిర్మాణము.	10—00	0—50	404/—	"	"
5.	పెదమూరపాడులో సబ్ సెంటరు భవననిర్మాణము	10—00	0—50	375/—	"	"
6.	పెనుమాకలో సబ్ సెంటర్ భవన నిర్మాణము.	10—00	0—50	438/—	"	"

(సం.) పి. సుబ్బారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు—2
జిల్లా పరిషత్, గుంటూరు.

ముఖ్య ప్రకటన

ఎక్స్‌పో పాపులారిటీ పోటీ
ఎక్స్‌పో పాపులారిటీ పోటీలోచేరి,వందలాది బహుమతులు పొందండి.ఎంట్రీఫీజు లేదు. Mayur Agencies(APD) Jaiganj, Aligarh.

IX వ అడిషనల్ సిటీ సివిల్ కోర్టు, మద్రాస్.
O. S. No. 1022 of 1972
వాది: విజయ పబ్లిక్స్,
ప్రతివాది: శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కంపెనీ, ఆఫీసు: సెయిల్ రోడ్, చిట్యాల్, నల్గొండ జిల్లా (ఏ. పి.)
ప్రతివాది కోర్టుకు హాజరగుటకై పై దావా తేది 28—8—1972 నకు వాయిదా వేయబడియున్నది. అట్లు, రాకున్న యీ దావా విచారింపబడి, ఎక్సుపార్టీగా తీర్మానింపబడును.
బి. టి. శేషాద్రి,
వాదితరపు అడ్వకేటు, మద్రాసు.

28 వ డ్రా
రాజస్థాన్ స్టేట్ లాటరీస్
కోజారీ డ్రా ఫలితములు
డ్రా తేది 20—7—1972
మొదటి బహుమతి రు. 1000/—
B 158404
3 బహుమతులు రు. 500/—ఒక్కొక్క టి
A 342605 C 149576 D 743707
ఇతర సీరీస్‌లో గల ఇట్టి నెంబర్లులో ఒకటికి రు.50 వంతు: 12 కన్సోలేషన్ ప్రైజులు గలవు.
జైరెక్స్, స్టాల్ సేలింగ్ టి
స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

మిలిటరి ఇంజనీర్ సర్వీసెస్
ఈ క్రింది 1 మరియు 2 టెండరులకు టెండర్లు జారీ చేయుటకు క్రమంగా 31—7—1972 మరియు 7.8.1972 వరకు దరఖాస్తులను చీఫ్ ఇంజినీర్, సదర్న్ కోన్, పోస్ట్ సెంట్‌జార్జి, మద్రాసు—9 వారు స్వీకరించెదరు.
1. జి టి ఆర్ ఇ, బెంగుళూరు కొరకు అదనపు టెక్నికల్ అనెక్సిమేషన్ మరియు తత్సంబంధమైన సౌకర్యములు, అంచనా విలువ రు. 9.71 లక్షలు.
2. అవడి వద్ద విద్యాహితులైన ఆఫీసర్లు 24 మంది నివాసపుపని నిర్మాణము. అంచనా విలువ రు. 12.34 లక్షలు.
వివరములకు 1 టెండరునకు 19.7.72 న గల ఇండియన్ ట్రేడ్‌జర్నల్‌ను, 2వ టెండరునకు 26—7—1972 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడవచ్చును.
davp 683 '444'72

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వైద్యము, హోమియోపతి వైద్యములు డైరెక్టరు, హైదరాబాదు.
ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, హైదరాబాదు, వరంగల్ మరియు నిజామియా తిబ్బి కళాశాల, హైదరాబాదులలో ఆయుర్వేద యూనాని, 5½ సంవత్సరముల డిగ్రీ కోర్సులకు ప్రవేశము.
ఒకే ప్రయత్నమున ఉత్తీర్ణులైన పి. యు. సి. (రసాయనిక బవుతిక శాస్త్రములు అభిమాన విషయములుగ) లేక హెచ్. ఎస్.సి., 12 వ తరగతి (బహుళార్థ సాధక) ఆంధ్రప్రదేశ్ (లేక యింటర్‌మీడియేట్) పరీక్ష లందు లేక వానికి సమానములుగ గుర్తింపబడిన ఇతర పరీక్షలందు (రసాయనిక బవుతిక శాస్త్రములు అభిమాన విషయములుగ) కృతార్థులైన అభ్యర్థుల నుండి 5½ సంవత్సరముల బి. ఎ. ఎం. ఎస్. మరియు బి. యు. యం. ఎస్. డిగ్రీ కోర్సుల మొదటి సంవత్సరమున ప్రవేశమునకై దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. సక్రమముగా పూర్తి చేయబడిన దరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేది ఆగస్టు 10, 1972.
ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, హైదరాబాద్—23 లేక ప్రిన్సిపాల్ నిజామియా తిబ్బి కళాశాల, హైదరాబాదు—2 వారికి వ్రాతపూర్వక దరఖాస్తు, ఈ క్రింది నియమ నిబంధనలతో ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, హైదరాబాదు / వరంగల్, నిజామియా తిబ్బి కళాశాల, హైదరాబాద్‌లో ప్రవేశము పొందుటకు ఒక అప్లికేషను ఫారము, ఇతర వివరములు, ప్రాస్పెక్టస్ అమ్మకపు నిమిత్తము సరఫరా చేయబడును.
ఇవి ద్వారా పొందదలచినచో (1) పోస్టల్ ఆర్డర్ ఫస్ట్ క్లాస్ ద్వారా అప్లికేషను ఫారం, ప్రాస్పెక్టస్ నిమిత్తము రు.1 (ఒక రూపాయి) తపాల బిళ్లలు అంటించబడి (తపాలా బిళ్లలు విడిగా పంపరాదు) తన చిరునామా వ్రాయబడిన ఒక కవరు (కవరు పై 15 సెం.మీ. × 33 సెం. మీ.) మరియు ఒక దరఖాస్తు ఫారము (ప్రాస్పెక్టస్ వెలకాగాను రూ. 1/— (ఒక రూపాయి) ట్రెజరీలో చెల్లించబడిన రసీదు రుసుము రూ 1/—(ఒక రూపాయి) ప్రభుత్వ ట్రెజరీలో "XXIII-Medical A-Medical, Medical Colleges and Schools—Govt. Ayurvedic College/Nizamia Tibbi College, Hyderabad-A.P. Cost of the prospectus and application form" శాతాలో జమ కట్టవలెను.
గమనిక:— దరఖాస్తు ఫారం వెల ఇండియన్ పోస్టల్ మనీ ఆర్డరు, పోస్టల్ ఆర్డరు, తెక్కు లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా పంపినచో స్వీకరింపబడదు.
డైరెక్టరు,
వైద్యము హోమియోపతి
హైదరాబాదు—2.

కె. సి. పంత్ హైదరాబాద్ పర్యటన

హైదరాబాద్, జూలై 23 : కేంద్ర దేశీయాంగశాఖలో మంత్రి శ్రీ కె. సి. పంత్ జూలై 26వ తేదీ ఉదయం 10 గంటలకు విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు విమానంలో ఢిల్లీ తిరిగి వెడతారు.

శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ ఉప మంత్రి శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ జూలై 23వ తేదీ ఉదయం 9 గంటలకు ఢిల్లీ నుంచి విమానంలో హైదరాబాద్ వస్తారు. 26వ తేదీన రాత్రి 8—25 గంటలకు విమానంలో ఢిల్లీ తిరిగి వెడతారు.

శ్రీ నూరుల్ హసన్

కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ జూలై 24వ తేదీ ఉదయం 9 గంటలకు విమానంలో ఢిల్లీ నుంచి హైదరాబాద్ వస్తారు. అదే రోజు రాత్రి 8.35 గంటలకు బొంబాయి బయలుదేరి వెడతారు.

—:o:—

బెంగుళూరు, జులై 23 : ఉత్తర కెనరా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీస్ వారు, వ్యవసాయ పెట్టుబడి కార్పొరేషన్ సహాయంతో 25 టన్నుల ఉత్పాదక శక్తిగల చేపనూనె (ఎర్రపు) ఫ్యాక్టరీని నెలకొల్పడానికి నిర్ణయించారు.

ఏ సెంట్లు కావలెను
అనేక సమూనాలలో మిక్కిలి ఆకర్షణీయముగానున్న మా క్యాలెండర్లకు అర్డర్లు సంపాదించుటకు ఏజెంట్లు కావలెను. మా యేజంట్లకు వీలున్నంత అధిక కమీషన్, వాడుకదారులకు మిక్కిలి తక్కువ వెలకు యివ్వగలము.
Shivkasi Calendar Co.,
33, Chittaranjan Avenue, Calcutta-12.

హోమియోపతి వైద్య విధానముపై తెలుగులో సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ యివ్వబడును.
ప్రాస్పెక్టసు కొరకు మాకు వ్రాయండి.
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
27—1—24, ఏలూరు రోడ్,
గవర్నరుపేట, విజయవాడ—2.

టెక్నికల్ ఎడ్యుకేషన్
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే జరుపబడు అగ్రికల్చర్ అండ్ ఇండస్ట్రియల్ వర్కర్స్ పరీక్షలకు 4 నెలల శిక్షణ పొందుటకై 8 వ క్లాసు ప్యాసు, ఎస్. ఎస్. సి., పి. యు. సి., మెట్రిక్ ప్యాసు లేక ఫెయిల్ అయిన విద్యార్థులు, విద్యార్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. హాస్టలు వసతి కలదు. ఉద్యోగం గ్యారంటీ. ఈ కోర్సులు ప్యాసైన వారు అగ్రికల్చర్ డిపార్టుమెంటులోను హైస్కూల్స్‌నందు, పంచాయితీ సమితులలో టీచర్సుగాను ఫీల్డ్‌మెన్‌గాను పని చేసి నెలకు రు. 180 నుండి రు. 250 లు వరకు జీతం పొందవచ్చును.
(పోస్టల్ ట్యూషన్ కూడ కలదు)
ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములలోను మా ట్రైనింగ్ సెంటర్సు కలవు. పూర్తి వివరములు, అప్లికేషన్ కావలసిన వారు రు. 1—50 పైమనిఆర్డరుచేసి పొందవలెను.
ప్రిన్సిపాల్,
ఎస్.ఎస్.టి.ఎజి.టి. ఇన్‌స్టిట్యూట్ (రిజిస్టర్డ్)
హెచ్. ఒ. రామారావుపేట, కాకినాడ—4.

ఆమదాలవలస కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, నెం.ఏ.300
ఆమదాలవలస.
ప్రీ మార్కెట్ వంచదార కొనుగోలుకు టెండరు
1971—72 లో ఉత్పత్తి అయినటు వంటి డి—30 గ్రేడ్ వంచదార సుమారు 1500 క్వింటాల్సు కొనుగోలు చేయుటకు హెచ్.ఎల్.సుగర్ లైసెన్సుకలిగియున్నపార్టీల నుండి సీలువేసిన టెండర్లను 2—8—72వ, ఆలోగా కోరబడుచున్నవి. టెండరు తేది: 3—8—72 సా: 4 గంటలకు హాజరైన టెండర్ల సమక్షమున తెరువబడును. 100 బస్తాలకు తక్కువ అవర్లు అంగీకరించబడదు. తెలియపర్చవలసినరేటు ఎక్స్—ఫ్యాక్టరీ గోదామున్న వద్ద బస్తాటకిటి బేసిక్ ధర అయి వుండవలెను. అనగా ఎక్సయిజు డ్యూటి వేర్చరాదు. టెండర్లతోపాటు ప్రతియొక బస్తాకు రు. 10 వంతున రొకముగా ధరావతు చెల్లించవలెను.
డెలివరి కార్యక్రమము ఫ్యాక్టరీ నిర్ణయము మేరనుండి యుండును. విజయము పొందిన టెండరును, మిగతా సొమ్మును కపాడ చెల్లించి టెండరు ఫారములోగల నిబంధనలు, షరతులు ప్రకారము కాంట్రాక్టు తీసుకొని పూర్తి సరుకును తీసుకొని వెళ్ళవలెను. ఆ విధంగా పార్టీ చేయలేనట్లయి కాంట్రాక్టు రద్దయి నట్లు పరిగణించి, వారు డిపాజిట్టు చేసిన మొత్తమును ఫ్యాక్టరీ ఖాతాకు భుక్త పరచుకొని బయలు దేరగలము చెప్పకుండా ఏ టెండరునైనను లేక అన్నింటిని పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేక నిరాకరించుటకు మేనేజింగ్ డైరెక్టరువారికి అధికారము కలదు.
టెండరు ఫారములు ఫ్యాక్టరీ వద్ద పని వేళలో రు. 2/— సాధారణ ధర చెల్లించి పొందవచ్చును.
ఎస్. వేంగోపాల్,
మేనేజింగ్ డైరెక్టరు.

ఎ. ఐ. సి. సి. బృందం సిఫార్సుల సడలింపు

కార్యవర్గంచే ఆమోదింపచేయడంలో ముఖ్యమంత్రుల సఫలత

న్యూఢిల్లీ, జూలై 23 : అఖిలభారత కాంగ్రెసు కమిటీకి చెందిన బృందం భూ సంస్కరణల గురించి చేసిన సిఫారుసులో అనేక అంశాలలో తీవ్రత తగ్గించి ఆ విధంగా మార్చుచేసిన రీతిలో సిఫార్సులను కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించేట్టు చేయటంలో, కాంగ్రెసు ముఖ్యమంత్రులు నిస్సిగ్గుడ కృత కృత్యులైనారు.

గరిష్ఠ పరిమితి చట్టాలు అమలు కావలసిన తేదీ, విజయోత్సవాలు, ప్రభుత్వ వనరుల ద్వారా సిటిపారుదల లభించే భూములకంటే ప్రమాణేటు మారుటలో సేద్యపు నీటి వసుపాయం లభించే భూముల విషయంలో చూపవలసిన ప్రత్యేకత, కుటుంబ నిర్వచనం వంటి అనేక ప్రధాన అంశాంపై బృందం సిఫార్సులు బాగా తీవ్రస్థాయిలో వున్నందున వాటిని అసలు రూపంలో ఆమోదించటం జరుగలేదు.

ఇక యీ భూసంస్కరణల గురించి ఎ. ఐ. సి. సి. బృందం చేసిన సిఫార్సులు, నేడు కేంద్ర వ్యవసాయమంత్రి ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చకు వచ్చాయి.

పార్టీ మధ్యంతర ఎన్నికల ప్రణాళిక తయారీ చేయబడిన తేదీ జనవరి 24, 1971 నుంచి, ఒక్కసారి గట్టిష్ట పరిమితిచట్టాలు అమల్లోకి రావాలని కార్యవర్గం నిర్ణయించింది. కుటుంబం అంటే, భార్య భర్త, పుత్రులు మైనర్ దశలోని పిల్లలు అని నిర్వచించటం కూడా కాంగ్రెసు కార్యవర్గం చేసిన ముఖ్య నిర్ణయాలలో ఒకటి.

మినహాయింపుల విషయంలో కూడా పండ్ల తోటలు, కాఫీ రబ్బరు మొదలైన తోటలు, మతసంస్థలు, విద్యా సంస్థలకు చెందిన భూములు మున్నగు వివాదాస్పదమైన కొన్నిటి పై నిర్ణయాన్ని రాష్ట్రాలకు వదలి వేశారు. అయితే కొన్ని ఆంక్షలు వుంచటం జరిగింది.

పరిహారం విషయంలో కార్యవర్గం పార్టీ బృందం సిఫార్సులను చాలా వరకు ఆమోదించింది. అయితే పరిహారం, కమతాలపొచ్చు తగ్గులను బట్టి వేర్వేరు స్లాబులో వుండాలనీ పొచ్చు కమతాలను తక్కువ పరిహారం వుండాలనీ బృందం చేసిన సిఫార్సులలో పేర్కొనబడింది.

సహకార వ్యవసాయ సంఘాలకు చెందిన భూములను, తనఖాపై సహకార బ్యాంకులు బ్యాంకింగ్ కంపెనీల ఆదీనంలోవుండే భూములు, గరిష్ట పరిమితి చట్టం వర్తించకుండా మినహాయించాలని బృందం చేసిన సిఫార్సులను కార్యవర్గం ఆమోదించింది. బాగా నిర్వహించబడే భూములు, యంత్రాలు ఉపయోగించి నిర్వహించబడే భూములు (మెకనైజ్డ్ ఫారమ్స్) దైర్యసాహసాలకు అవార్డుగా యివ్వబడిన భూములు చక్కెర ఫ్యాక్టరీలు నిర్వహించే చెరకు భూములు, మాజీ సంస్థానాధీశుల క్షేత్రాలు వీటి విషయంలో మినహాయింపు వుండదు.

కేంద్ర, రాష్ట్ర జిల్లాస్థాయిలో కమతాల గరిష్ట పరిమితి ఆశయానికి అనుకూలంగావున్న ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమా సంఘాలను ఏర్పాటు చేయాలని కూడా అంగీకరించబడింది.

గరిష్ట పరిమితికి సంబంధించిన చట్ట నిర్మాణ వ్యవహారం ఈ సంవత్సరం ఆఖరుకు పూర్తి కావాలని కూడా కార్యవర్గం అంగీకరించింది.

విజయవాడలో 31 న హేమమాలిని నృత్యం

శాతవాహన కళాశాల సహాయార్థం ఏర్పాటు

విజయవాడ, జూలై 23 : విజయవాడ శాతవాహన కళాశాల సహాయార్థం ఈనెల 31 వ తేదీనాడు ప్రముఖ నర్తకి, నటీమణి కుమారి హేమమాలిని నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఏడాది సైన్సు ఆర్ట్సులలో కూడా కోర్సులు ప్రారంభిస్తున్న ఈ కళాశాల పోయినేడాది నాలుగు ఇంటర్ మీడియేట్ సెక్షన్‌లతో ప్రారంభమైంది. బి. కామ్.లో మాత్రం ఇంగ్లీష్ తెలుగు బోధన భాషల సెక్షన్‌లను నిర్వహించింది. ఈ ఏడాది కొత్త భవనంలో లాబొరేటరీ లనుచేసి అదనపు కోర్సులతో ప్రారంభం కానున్న తరుణంలో కుమారి హేమామాలిని నృత్య ప్రదర్శన సహాయంతో లక్ష రూపాయల నిధి మూలు చేయాలని సంకల్పించినట్లు కళాశాల కరస్పాండెంట్ కార్యదర్శి శ్రీ జి. రామశాస్త్రి తెలియజేశారు.

కుమారి హేమామాలిని తమ బృందంలో కేవలం రాకపోకల ఖర్చులు మాత్రం తీసుకుని స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాలులో మూడుగంటల ప్రదర్శన ఇవ్వటానికి అంగీకరించిందని ఆయన చెప్పారు.

శాతవాహన కళాశాల పోయినేడాది ప్రారంభమైంది.

భూటాన్ రాజు మృతికి రాష్ట్రపతి, ప్రధాని సంతాప సందేశాలు

న్యూఢిల్లీ, జూలై 23 : భూటాన్ రాజు జిగ్మీదోర్జీ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు రాజు ఆశీకేసాంగ్ వాంచుక్, యువ రాజు సిన్‌గైలకు సందేశాలను పంపించారు.

"మా పట్ల చూపించిన స్నేహభావాన్ని మేము ఎల్లప్పుడు సంతోషంతో గుర్తుంచుకొనేవారము. ఆయన మృతి వారు వ్యక్తిగతమైన నష్టం"అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

రాజుజిగ్మిదోర్జీవాంగ్‌చుక్ ఆకస్మికంగా మృతి చెందినందుకు తమ తీవ్ర విచారాన్ని భారత ప్రభుత్వం తరపున కూడా సంతాపాన్ని భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, భూటాన్ కొత్త

విద్యుచ్ఛక్తి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వ చర్యలు

మంత్రి శ్రీమతి జయప్రద హామీ: శాసనసభలో విద్యుచ్ఛక్తి పద్దు ప్రతిపాదన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 23 : ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి గిరాకీ ఏటా 15 శాతం పెరుగుతున్నదనీ, ఈ గిరాకీని తట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు అన్నిటినీ తీసుకుంటున్నదనీ, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదనీ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీమతి భువనం జయప్రద నిన్న శాసన సభలో చెప్పారు.

రు. 7, 89,63,900 ల మేరకు విద్యుచ్ఛక్తి పద్దును, రు. 9,78,46,300 ల మేరకు విద్యుచ్ఛక్తి పథకాలపై పెట్టుబడి వినియోగం పద్దును ప్రతిపాదిస్తూ, ఉత్పాదక శక్తిని పెంచడానికి విద్యుదుత్పాదకు బాగా అనువైన ప్రదేశాల పరిశీలన పూర్తి అయిందనీ, కొన్ని ప్రాజెక్టు నివేదికలు అప్పుడే తయారు అయినవనీ, 1972—73 లో సింగూరు జల విద్యుత్ పథకానికి సంబంధించిన పరిశీలన పనులను ప్రారంభించడానికి, ప్రాణహిత, కె. సి. కాలువ, సింగారెడ్డి, పులిచింతల, ఎగువ కృష్ణా జల విద్యుత్ పథకాలకు సంబంధించిన మిగతా పరిశీలన పనులు పూర్తి చేయడానికి సంకల్పించబడిందనీ ఆమె అన్నారు.

నాగార్జునసాగర్ పంప్‌స్టోరేజి జల విద్యుత్ పథకానికి ప్రణాళికా సంఘం ఇటీవలనే ఆమోదం తెల్పిన విషయం ఆమె సభకు తెలుపుతూ, రు. 939 లక్షలు ఖర్చు అయ్యే ఈ పథకం మరి విద్యుత్కేంద్రాలు చేపట్టినదనీ, 1972—73 లో బోర్డు బడ్జెట్‌లో లక్ష రూపాయలు కేటాయించబడినదనీ ఆమె వివరించారు.

వైవేలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో ఆంధ్రప్రదేశ్‌కు వాటా ఇచ్చే విషయం ఇంకా పరిశీలనలో ఉన్నట్లు, కేంద్ర ప్రభుత్వం తెల్పిందని ఆమె చెప్పారు. సోమశిల ప్రాజెక్టు విషయంలో చర్యలు తీసుకుంటున్నామనీ అన్నారు.

విద్యుచ్ఛక్తి ప్రణాళికకోసం అదనపు వనరులు సమకూరించడంకోసం గృహ వాడకాల విద్యుత్ రేటు, వ్యవసాయ పాడకం రేటు పెంచడం ద్వారా రెండుకోట్ల రూపాయలు సేకరించాలని గతంలో ప్రణాళిక సంఘంతో జరిపిన చర్చలలో చేసిన నిర్ణయాల అనుసారం చర్యలు చేపడుతున్నామని శ్రీమతి జయప్రద చెప్పారు. గృహవాడకాల రేటును పెంచడం జరిగిందనీ, వ్యవసాయ రేటు 16 పైసలకు పెంచాలని విద్యుత్కేంద్రం చేసిన నిర్ణయం ప్రభుత్వం ఆమోదం పొందినది గనుక ఆగస్టు 1 వ తేదీనుంచి అమలులోకి వస్తుందని మంత్రి అన్నారు.

ఈ సందర్భంలో శ్రీమతి జయప్రద సభకు సమర్పించిన వివేచికలో ఇంకా ఇలా చెప్పారు.

వాటాగా ప్రణాళికాంతానికి 884 మెగావాట్లు గరిష్ఠ గిరాకీ ఉండగలదని అంచనా వేయబడింది. దీనిని తట్టుకోవడానికి స్థాపిత శక్తి 1096 మెగావాట్లు ఉండాలి.

కొత్తగూడెం మూడవ దశలో 110 మెగావాట్ల మొదటి యూనిట్ సమారు 1973 మార్చినాటికి విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలదని ఆశించబడుతున్నది. ఆ తరువాత రెండవ యూనిట్ చేర్చబడుతుంది.

దిగువ సీలేరు

దిగువ సీలేరుపై పనిబాగా సాగుతున్నది. 1974 మార్చినాటికి ఇక్కడ మూడు మెగావాట్ల మొదటి యూనిట్ ద్వారా ఉత్పత్తి ప్రారంభించడానికి చర్య తీసుకోబడుతున్నదనీ పనిమండి తొలగించేవాటిని లెక్కలోకి తీసుకున్న మీదట వాటగల పంచవర్ష ప్రణాళికాంతానికి స్థాపిత శక్తి 858 మెగావాట్లు ఉంటుంది. 884 మెగావాట్లు అంచనా వేసిన గరిష్ఠ గిరాకీని తట్టుకోవడానికి ఈ స్థాపిత శక్తి చాలనందు మూలంగా వాటగల ప్రణాళికాంతానికి విద్యుచ్ఛక్తి కొరత ఉండగలదు. విద్యుచ్ఛక్తి గిరాకీ పెరుగుదల విద్యుత్ ఉత్పాదక శక్తి పెరుగుదలను మించి ఉండవచ్చు గనుక ఆ తరువాత కూడా కొరత కొనసాగవచ్చు.

విద్యుచ్ఛక్తికి కేటాయింపులు

రాష్ట్రంలో ప్రస్తుత స్థాపిత శక్తి 667.9 మెగావాట్లు ఇందులో 267.9 మెగావాట్లు జలవిద్యుచ్ఛక్తి 380 మెగావాట్లు ధర్మల్ విద్యుచ్ఛక్తి 20 మెగావాట్లుగాను టర్బో విద్యుచ్ఛక్తి, రాయలసీలు అభివృద్ధి పథకాలకు కేటాయించిన రు. 205.40 లక్షలతో పాటు 1971—72 లో వార్షిక ప్రణాళిక విద్యుచ్ఛక్తి బోర్డుకు రు. 3591.72 లక్షలు దీనికితోడు తెలంగాణా ప్రత్యేకాభివృద్ధి పథకాల కింద ప్రభుత్వ గ్రామీణ విద్యుదీకరణకోసం రు. 300 లక్షలు సమకూర్చింది.

1972—73 వార్షిక ప్రణాళికలో విద్యుచ్ఛక్తి రంగానికి మొత్తంమీద రు. 3749 లక్షలు కేటాయించబడింది. రాయలసీమ అభివృద్ధి కార్యక్రమానికి చెందిన రు. 300 లక్షలు కూడా ఇందులో చేరి ఉన్నాయి. దీనికితోడు తెలంగాణా ప్రత్యేకాభివృద్ధి కార్యక్రమంకోసం వేరే రు. 300 లక్షలు కేటాయించబడింది. ఈ మొత్తం రు. 3749 లక్షలలోను రు. 583 లక్షలు ప్రభుత్వ పథకాల మీద మిగతా రు. 3166 లక్షలు బోర్డు పథకాలమీద వెచ్చించబడుతుంది.

జలమెలలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కేంద్రం పథకం ఎప్పటికిపూర్తి అవుతుందో పరిశీలించిన మీదట పవర్‌హౌస్, విద్యుత్ వర్క్స్‌కు సంబంధించిన ఇతర సివిల్ పనులు చేపట్టబడుతాయి. ఆంధ్రప్రదేశ్ పవర్‌హౌస్ పనులకోసం 1972—73 బడ్జెట్ అంచనాలలో రు. 27 లక్షలు కేటాయించబడినాయి.

శ్రీశైలం జలవిద్యుత్ పథకం

శ్రీశైలం జలవిద్యుత్ పథకం విషయంలో ప్రస్తుత మూలధన వ్యయం రు. 109 కోట్లవరకు పెరగవచ్చు. నివిధ పనులు విద్యుత్‌పరికరాలకోసం 1972—73లో రు. 420 లక్షలు కేటాయించబడింది. దిగువ సీలేరు జలవిద్యుత్ పథకం విషయంలో 1974 మార్చినాటికి మొదటి యూనిట్ పని చేయడం ప్రారంభించడానికి వీలు కలిగించడానికి భారత ప్రభుత్వంనుండి అదనపు ఆర్థిక సహాయం పొందడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి.

ఎగువ సీలేరు విద్యుత్ కేంద్రంవద్ద ఇప్పుడున్న 2 ఇంటూ 60 మెగావాట్ల సెట్లకు తోడుగా ఈ పథకం కింద 60 మెగావాట్ల సెట్‌ను ఒకదానిని నెలకొల్పడానికి సంకల్పించబడింది. ఈ అదనపు సెట్‌కు నెలకొల్పడానికి దాదాపు రు. 414 లక్షలు ఖర్చు అవుతుంది.

కొత్తగూడెం థర్మల్ పథకం నాలుగవ దశ, కొత్తగూడెంవద్ద ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్ల స్థాపనకు ఈ పథకం ఉద్దేశిస్తున్నది.

విజయవాడ థర్మల్ పథకం మొదటి దశ : ఈ పథకం మొదటి దశలో ఇబ్రహీంపట్నం దగ్గర 2 ఇంటూ 200 మెగావాట్ల శక్తిగల యూనిట్ స్థాపనకు ఉద్దేశిస్తున్నది. ఈ మూడు పథకాలకు ప్రణాళికా సంఘం ఆమోదం పొందవలసి వుంది.

అంతర్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదక కేంద్రాలనుండి అధికంగా నిలవఉన్న విద్యుచ్ఛక్తిని వినియోగస్తానాలకు రవాణా చేయడం కోసం వచ్చే రెండు మూడు సంవత్సరాలలో 400 కె. వి. లైనులు నిర్మించవలసి ఉంది.

1972—73 లో కలికిరి కర్నూలుజిల్లా స్టేషనులవద్ద అదనపు ట్రాన్సు ఫార్మర్‌లు స్థాపించేపని చేపట్టబడుతుంది.

శ్రీశైలం—కంబం 132 కె.వి. లైను, కంబం 132 కె. వి. సబ్‌స్టేషను నిర్మాణం పూర్తి కావచ్చే దశలో ఉంది. ఇవి 1972—73 లో పూర్తి కాగలవని ఆశింపబడుతున్నది. 1972—73 లో ధర్మవరంవద్ద అదనపు ట్రాన్సు ఫార్మర్ల స్థాపన పీమదోల వద్ద ట్రాన్సుఫార్మర్ శక్తి పెంపుదల పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది.

రైల్వే విద్యుదీకరణ

రైల్వే విద్యుదీకరణ ఒక ప్రత్యేక పథకం. ఈ పథకం చిత్తూరుమండి రేణిగుంట, నాయుడుపేట, గూడూరు పీడుగా నెల్లూరు వరకు 132 కె. వి. లైను నిర్మాణానికి సంకల్పిస్తున్నది. చిత్తూరు—రేణిగుంటల మధ్య భాగం పూర్తి అయింది.

గుణదల సబ్‌స్టేషనులో మిగిలిన పనులు 1972—73 లో పూర్తి చేయబడుతాయి. నిధులకొరతవలన ఇతర పనుల విషయంలో అంతగా ప్రగతిని సాధించడానికి వీలుకాలేదు.

బలిమెల ఎగువ సీలేరు మధ్య 220 కె. వి. ఎస్. పి. అంతర్‌రాష్ట్ర లైను నిర్మించడానికి రు. 53.56 లక్షల అంచనా వ్యయంతో ఒక పథకాన్ని కేంద్ర ప్రతిపాదిత పథకంగా నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో అమలు పరచడానికి ప్రణాళికా సంఘం ఆమోదించింది. ఈ అంచనాలో ఒరిస్సా ప్రభుత్వం వాటా రు. 38.77 లక్షలు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవాటా రు. 14.77 లక్షలు. ఈ లైనును ఒరిస్సా ప్రభుత్వం నిర్మిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాటా క్రింద రు. 358 లక్షల మొత్తాన్ని ఒరిస్సా ప్రభుత్వానికి చెల్లించడం జరిగింది.

రు. 254 లక్షల అంచనా వ్యయంతో నెల్లూరు—ఎన్నూరు 220 కె. వి. లైనును నిర్మించడానికి సంకల్పించబడింది. దీనికి ప్రణాళికా సంఘం ఆమోదం అందింది. ఈ అంచనాలలో ఆంధ్రప్రదేశ్ వాటా రు. 182 లక్షలు తమిళనాడు వాటా రు. 72 లక్షలు. 31—3—72 ఆఖరు నాటికి రు. 45.57 లక్షలు ఖర్చు అయింది. 1972—73 లో రు. 36 లక్షల పేకేటాయింపు చేయబడింది.

రు. 156 లక్షల అంచనా వ్యయంతో హంపి గుత్తల మధ్య 220 కె. వి. లైను నిర్మించే కార్యక్రమం కూడా తలపెట్టబడింది. దీనిని ప్రణాళికా సంఘం ఆమోదించింది.

1972—73 లో 1,012 గ్రామాలకు విద్యుదీకరణ సౌకర్యం కల్పించాలని విద్యుచ్ఛక్తి బోర్డు సంకల్పిస్తున్నది. తెలియజేసిన కార్యక్రమంకోసం పూర్తి పద్దుకింద రు. 300 లక్షలమేరకు తెలంగాణా ప్రాంతీయ సంఘం రాయలసీమ అభివృద్ధి బోర్డు గ్రామీణ విద్యుదీకరణ సంస్థ అందజేసే ప్రత్యేకనిధులలోనే తలపెట్టిన ఈ లక్ష్యాలను సాధించవలసి ఉంటుంది.

విద్యుచ్ఛక్తి యూనిట్ల విక్రయాలు క్రమేణ పెరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి నికర ఆదాయం రు. 54 కోట్లమేరకు లభించగలదని ఆశించబడుతున్నది. ఇంతకు ముందు తెలిపినట్లుగా నిర్వహణ ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయి. నికర మిగులు రు. 25 కోట్లువరకు ఉండగలదని ఆశించబడుతున్నది.

మద్రాసు, జూలై 23 : నేడు ప్రారంభమయ్యే ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనడానికి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న సాయంకాలం ఇక్కడినుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. ఆయన వెంట రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ షణ్ముగం వెళ్ళారు.

తలపై ఛైరాన్ని కవుసిని అధ్యక్షులు శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి హైదరాబాదులో ఈ నెల 18 న జరిగిన అఖిలపక్ష సమావేశం సందర్భంగా ఆయనకు గాంధిజీ చిత్రపటాన్ని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమర్పించారు. ఈ సభకు శాసనసభ సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

'73 ఆగస్టు నాటికి ఇళ్ల స్థలాల కేటాయింపు

ముఖ్యమంత్రులకు కాంగ్రెస్ కార్యవర్గం ఆదేశం

న్యూఢిల్లీ, జూలై 23 : గ్రామీణ ప్రాంతాలలో ఇళ్ళస్థలాల కేటాయింపులు వచ్చే ఏడాది ఆగస్టు నాటికి పూర్తయ్యేటట్లు సకల చర్యలను తీసికోవలసిందని పార్టీ ముఖ్యమంత్రులకు ఇదివరలో ఇచ్చిన ఆదేశాన్ని కాంగ్రెస్ కార్యవర్గం నిన్న పునరుద్ఘాటించింది.

ఈ విషయాలలో తాము అప్పుడే చర్యలు తీసుకుంటున్నామనీ, నిర్ణీత తేదీ నాటికి లక్ష్యాన్ని సాధించగలమనే ఆశిస్తున్నామనీ ముఖ్యమంత్రులు చెప్పారు. అయితే అనేక రాష్ట్రాలు కేంద్రం రాష్ట్రాలకు ఆర్థిక సహాయం చేయాలన్నారు.

అత్యవసర ప్రాతిపదికపై భూమిని స్వాధీన పరచుకొనడానికిగాను రాజ్యాంగం 31 (సి) అధికరణ క్రింద ఒక శాసనాన్ని తీసుకురావలసిందిగా ముఖ్యమంత్రులు కేంద్రాన్ని కోరారు.

ముఖ్యమంత్రులు అందజేసిన సమాచారాన్ని బట్టి, గుజరాత్‌లో సుమారు 3 లక్షల కుటుంబాలకు ఇళ్ళస్థలాలు యివ్వడానికిసుమారు 3 కోట్ల చదరపు గజాలు, హిమాచల్‌ప్రదేశ్ 13 వేల కుటుంబాలకు 291 ఎకరాలు, కేరళలో రెండు లక్షల కుటుంబాలకు 10 వేల ఎకరాలు, పంజాబ్‌లో 167 వేల కుటుంబాలకు 7047 ఎకరాలు, రాజస్థాన్‌లో 132 వేల కుటుంబాలకు 220 లక్షల చదరపు గజాలు, మహారాష్ట్రలో 10 లక్షల కుటుంబాలకు 26 వేల ఎకరాలు కావలసి వుంది.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే మాట్లాడుతూ, తమ రాష్ట్రంలో 8 లక్షల కుటుంబాలకు యివ్వడానికి సుమారు బదు లక్షల ఎకరాల భూమి ఉన్నదనీ, అందువల్ల ఈ నిర్ణయం అమలు చేయడంలో పెద్దచిక్కు వుండదనీ చెప్పారు.

2 ప్రాంతీయ ముద్రణాలయాలు

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన ! శ్రీమతి జయప్రద వెల్లడి

హైదరాబాద్, జూలై 23 : ప్రాంతీయ ముద్రణాలయాలను నెలకొల్పే ప్రతిపాదన ప్రభుతం పరిశీలిస్తున్నట్లు నేడు శాసన సభలో ముద్రణ వ్యవహారాల మంత్రి శ్రీమతి భువనం జయప్రద చెప్పారు.

రు. 2,19,08,500 ల మేరకు స్టేషనరీ ముద్రణ పద్దు సభలో ప్రతిపాదిస్తూ రాజమండ్రిలో ఒకటి, వరంగల్‌లో మరొకటి—రెండు ప్రాంతీయ ముద్రణాలయాలను నెలకొల్పడానికి రు. 344 వేలు ఖర్చు అవుతుందని అంచనా అని ఆమె అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ ప్రతిపాదను పరిశీలించడం జరుగుతున్నదని ఆమె వివరించారు.

ఇప్పుడు ముద్రణాలయాలలో సిబ్బందిని పెంచడానికి, యంత్రాలను మార్చడానికి రు. 129 లక్షలు ఖర్చు అవుతుందని, ఈ కార్యక్రమాలు దశలవారీగా అమలు కాగలవని ఆమె పేర్కొన్నారు.

ముద్రణ వ్యవహారాల శాఖ పునర్వ్యవస్థీకరణకోసం భారత ప్రభుత్వ ముద్రణాలయ జనరల్ మేనేజర్ శ్రీ ఆర్. రామస్వామి చేసిన సిఫార్సులలోపాలపరకు అమలు జరిగినట్లు ఆమె తెలియజేశారు. ఈ శాఖ చేపట్టిన సంక్షేమ కార్యకలాపాలను కూడా ఆమె వివరించారు.

ప్రభుత్వ అవసరాలకోసం వివిధ రకాలు కాగితం సేకరించడానికిగాను రు. 50 లక్షలు వినియోగించబడిందని ఆమె చెప్పారు.

కల్పకం అణు విద్యుత్ కేంద్రం ఉత్పత్తిలో ఆంధ్రకు వాటా

2వ యూనిట్ ఉత్పత్తిలో ఆంధ్ర, కేరళ, మైసూరులకు సగం వాటా: కేంద్రం నిర్ణయం

హైదరాబాద్, జూలై 23 : తమిళనాడులోని కల్పకం అణు విద్యుత్ కేంద్రంలో 200 మెగావాట్ల ఉత్పాదకశక్తిగల రెండవ యూనిట్ ఉత్పత్తిలో ఏభై శాతం మేరకు ఆంధ్రప్రదేశ్, కేరళ, మైసూరులకు పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు నిన్న శాసనసభలో విద్యుత్ శాఖ మంత్రిణి శ్రీమతి బి. జయప్రద వెల్లడించారు.

తమశాఖ పద్దులపై శాసనసభలో జరిగిన చర్చకు శ్రీమతి జయప్రద సమాధానం ఇస్తూ, కల్పకం యూనిట్‌నుంచి నూరు మెగావాట్ల విద్యుత్తును వినియోగించుకోగలమని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని చెప్పారు.

మైసూరు నుంచి విద్యుత్ వాటాకు సంబంధించి, ఈ విషయం ఇంకా పరిశీలనలో ఉన్నట్లు, కేంద్రం తెలిపిందన్నారు.

వాగనులు సమకూర్చే నిబంధనల సడలింపు

కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి: అసెంబ్లీలో మంత్రి కాకాని వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 23 : రైలు వాగనులు కొరతని కారణంగా ఎరువులు సరఫరా నిలిచిపోయిన దృష్ట్యా ఎరువులు సమకూర్చుకొనడానికి సంబంధించిన నిబంధనలను సడలించవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు, వ్యవసాయశాఖమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నిన్న శాసన సభలో చెప్పారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి మంత్రి జవాబిస్తూ, ఎరువుల కొరత నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.

వైద్యకళాశాలలచే విరాళాలవసూలు

శ్రీ సి. వి. కె. రావు ప్రతిపాదించిన మరొక సావధాన తీర్మానానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీంఖలీ అన్సారీ జవాబిస్తూ కాకినాడ, మరంగల్ వైద్య కళాశాలలు హెచ్చుగా విరాళాలు విద్యార్థులనుంచి వసూలు చేస్తున్నట్లయితే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

ఏట్టణాలలో ఇళ్ల విస్తరణకు అనుమతి

శ్రీ నారాయణరెడ్డి ప్రతిపాదించిన మరొక సావధాన తీర్మానానికి పురపాలక శాఖమంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు సమాధానమిస్తూ, పట్టణ ప్రాంతాలలోవున్న ఇళ్ళ విస్తరణకు మాత్రం అనుమతి యివ్వమని పురపాలక సంఘాలను ఆదేశించగలమని, అయితే ఖాళీ స్థలాలలో నూతన కట్టడాలను మాత్రం పట్టణ ప్రాంతాల అన్యాక్రాంత నిషేధ చట్టం కారణంగా నిషేధించడం జరిగిందనీ ఇది తాత్కాలికమైనదనీ అన్నారు.

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రోగోర్ మరియు హెలియోటాక్స్

ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశనిలో మీ వ్రత్తి, మిరప, కూరగాయలు మరియు పేయశగన పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలందు-దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.

• మనుష్యులకు మరియు జంతువులకు నిరపాయకరం.

పూర్తి వివరాలు వ్రాయండి:
టాటా ఫిషర్ రాలీస్ లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ డివిజన్
బి రోడ్, స్ట్రీట్, లండాలు.
మద్రాసు, కలకత్తా, బొంబాయి, న్యూఢిల్లీలో కార్యాలయాలు గలవు.

TATA-FISON RALLIS

టాటా సైపన్ ఉత్పత్తులు

RBM/9330 TL

మీ కుటుంబం కోసం ఒక ఇల్లు
లేక రూ. 1,00,000 నగదు గెలిచే సదవకాశాన్ని పోగొట్టుకోకండి

సింగర్ క్రీమ్ పౌన్ పోటీలో పాల్గొనండి!

706 ఇతర ఆకర్షణీయమైన బహుమతులు కూడా!

అన్ని బహుమతులూ, వాటి విలువలనుసరించి జాతీయ పన్నుల నిబంధనలకు లోబడి వుంటాయి.

సింగర్ సోయింగ్ మెషీన్ కంపెనీ
సింగర్ కంపెనీ వారి ట్రేడ్‌మార్క్

ఉచితం!
మెట్రో కుట్టు మెషీన్ కొన్నవారల్లా ఒక సింగర్ ఎయిర్ బ్యాగ్, స్టాండ్‌ను ఉచితంగా లభిస్తుంది!
పోటీ వివరములు, ఎంట్రీ ఫారములు అన్ని సింగర్ షోరూంలోనూ అనుమతి పొందిన డీలర్ల వద్దనూ లభిస్తాయి.
పోటీ గడువు తేది: 1972 అక్టోబర్ 31.

AIYARS-SM.304 TL

శక్తి ఉత్పత్తి చేయగానే సరిపోదు



ఉత్పత్తియైన విద్యుచ్ఛక్తిని సక్రమంగా స్వాధీనంలో ఉంచుకోవాలి. శక్తి ఉత్పాదక ప్లాంట్లను మరియు యంత్ర పరికరాలను అపాయాలనుండి రక్షించాలి. బి హెచ్ ఇ ఎల్ నరీ క్యూట్ బ్రేకర్లు ఈ రెండింటిని చేయగలవు. అవి శక్తినిరోధక లేదా ప్రవాహక సహాయ పరికరాలుగా పనిచేస్తాయి. మరియు "పొరపాట్లు" వలన విలువైన విద్యుచ్ఛక్తి సాధన సామగ్రి దెబ్బతినే ప్రమాదం ఏర్పడినప్పుడు అవి అత్యధిక అసంపూర్ణ ప్రవాహాలను నిరోధించి ప్లాంట్లను కాపాడుతాయి.

బి హెచ్ ఇ ఎల్, హైదరాబాద్, వారు చాల నమ్మకమైన, లాభదాయకమైన విశాలశ్రేణి మినిమమ్ ఆయిల్ సర్‌క్యూట్ బ్రేకర్ల (33KV నుండి 132KV) సమూనాలను మార్కెట్‌లో పెట్టేరు.

మళ్ళవి దేశంనుండి వచ్చిన ఆర్డరును సంతృప్తికరంగా ముగించిన పిమ్మట, హైదరాబాద్ ప్లాంట్ ఈ మధ్య కెన్యానుండి 5 మినిమమ్ ఆయిల్ సర్‌క్యూట్ బ్రేకర్లకు ఒక విలువైన ఆర్డరును సంపాదించింది. అంతేకాదు, ఇండియాలో, దాదాపు అన్ని రాష్ట్రాలలో, బి హెచ్ ఇ ఎల్, హైదరాబాద్, వారిచే సమకూర్చబడిన మినిమమ్ ఆయిల్ సర్‌క్యూట్ బ్రేకర్లు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
(ఒక భారత ప్రభుత్వ సంస్థ)
రామచంద్రపురం, హైదరాబాద్-32
రిజిస్టర్డ్ ఆఫీసు: 5, పార్లమెంటు వీధి, న్యూ ఢిల్లీ-1

శావలెను

ముఖ్యమైన స్థానాలలో బ్రాంచీలు నేజర్లు కావలెను. అర్హతలు S.S.L.C. వేతనం రు. 100–10–150. బ్యాంకు పెన్షనూ టీలు వసరం. 25 సైజు స్థలం వున్నంత అడ్రసుగల కవరుతో వ్రాయండి.
Popular Finance Trading Corpn, K. V. K. Nagar, Tuticorin-3.

వజ్రాలు
వజ్రాలు
వజ్రాలు
బంగారు నగలు
బంగారు నగలు
బంగారు నగలు
వెండి సామాగ్రి
వెండి సామాగ్రి
వెండి సామాగ్రి
వీకమ్‌సీ జ్యూయలర్స్
112, నేతాజీ రోడ్, మద్రాసు-1 ఫోన్: 31406
129, హామ్టన్ రోడ్, మద్రాసు-8 ఫోన్: 86242

తల్లిదండ్రులకు శుభవార్త!
పోలియో (POLIO) (బిడ్డల అవయవములకు పక్షవాతము)
అనుకోకుండా కలవరపడకండి. మీ బిడ్డలకు పునర్జన్మను యివ్వండి. తూనాని మరియు ఆధునిక (Electronics) విధానములద్వారా నరి క్రొత్త చికిత్సా విధానము. బూడ్డుగాని ఊతకర్రలుగాని అవసరము. వివరములు పంపండి. లేదా స్వయముగా సంప్రదించండి.
Medical Electronics
101, Strahans Road, Madras—12.
(పుట్టుకతనుకు 2 యేండ్ల వరకు వయస్సుగల బిడ్డల తల్లిదండ్రులు మాత్రమే సంప్రదింపవలెను.)

ఏనుగు మార్కు
స్పెషియల్ ఆయిల్ ఆరోమేటిక్ కెమికల్స్ మన్నుగునవి.
సింథెటిక్ పెర్‌ఫ్యూమ్స్ ఫ్లవర్ అట్స్ మన్నుగునవి.
పారిజాతమ్
శ్రీ రదేడ్ ట్రేడింగ్ కం. మద్రాసు-18
Phone RT14074.

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
ఎరువుల రవాణాకు టెండరు
విశాఖపట్నంలోగల మా ప్లాంటు నుండి రసాయనికపు ఎరువులను ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ ప్రదేశములకు ముఖ్యంగా శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు లారీలద్వారా రవాణా చేయుటకు అర్హికంగా మంచి స్థితిలో యుండి, సుస్థిరులైన టాన్స్‌పోర్టు ఆపరేటర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. షరతులు, నిబంధనలతో కూడినట్టి టెండరు ఫారములను ఉచితముగా మేనేజర్—ఎడ్మినిస్ట్రేషన్, కోరమాండల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్, 126 సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్—3 వారి నుండి పొందవచ్చును.
టెండర్లు స్వీకరించుటకు ఆఖరుతేది 18 ఆగస్టు 1972 సా: 4 గంటలు.

SUDARSAN CHIT FUNDS SCF
సుదర్శన్ చిట్ ఫండ్స్
సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్
(రిజిస్టర్డ్ ఆఫీసు: కర్నూలు-2)
వారి యూనిట్
సెంట్రల్ ఆఫీసు: సుదర్శన్ బిల్డింగ్, వైట్స్ రోడ్, మద్రాసు-14
ఈ క్రింద వివరించిన తమ క్రొత్త చిట్ గ్రూపులో చేరి మరియు క్రింద వివరించి చిట్ గ్రూపుయొక్క ప్రథమ వేలంపాట జరుపబడగలదని ప్రకటించుటకు సిద్ధపడుచున్నారము.
23/464 ఏలూరు రోడ్, లక్ష్మి బిల్డింగ్స్, బకింగ్‌హామ్‌పేట, విజయవాడ—2.

చిట్ గ్రూప్ నెం.	పాటకు	వేలం తేది
VAJ 30	రు. 5000	28-7-72
VAC 11	రు. 25000	29-7-72

aries

దినఫలం

సూచన వ్యవహారాలకు : జులై 24 సోమవారం మధ్యాహ్నం 12—4 వరకు తిథి మంచిది తరువాత మంచిదికాదు. ఉదయం 10—50 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 25 మంగళవారం తిథి మంచిది కాదు. మధ్యాహ్నం 12—12 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది. ప్రయాణాలకు : జులై 24 సోమవారం మధ్యాహ్నం 12—4 వరకు తిథి మంచిది తరువాత మంచిదికాదు. ఉదయం 10—50 వరకు నక్షత్రం మంచిది. (లంబయోగం మంచిదికాదు) తరువాత మంచిదికాదు. (ఉత్పాతయోగం మంచిదికాదు) 25 మంగళవారం తిథిమంచిదికాదు. మధ్యాహ్నం 12—12 వరకు నక్షత్రం మంచిదికాదు (మిత్రయోగం మంచిది) తరువాత సామాన్యం (మానసయోగం మంచిది)

(పర్జ్యము, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం : జులై 24 —ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగానే వుంటాయి కాని తరుచుగా ఏదో ఒక కారణంవలన ఆందోళన గురికాగలరు. సమయానికి మీకు మిత్రుల సహాయం లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. విలాస యాత్రలు చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా వుంటాయి. విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కాగలరు.

24-7-72 సోమవారం
శకం 1894 శ్రావణమాసం 2

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.
వృ ష భ ం.
అన్ని వ్యవహారాల్లోను చిక్కులు ఏర్పడతాయి. ఉద్యోగంలో ముఖ్యమైన పనులు మీరు స్వయంగా చూడడం మంచిది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది, పుష్యరా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు, సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆర్ద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కర్కాటకం

వృత్తిలో సాటివారిలో పోటీ పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి. ఆరోగ్యం సామాన్యంగా వుంటుంది. ఆశ్లేష నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి. పుబ్బా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కన్య

మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. చిత్తా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. కోర్టు వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. విశాఖ కాలక్షేపాల్లో పాల్గొంటారు. స్వాతి నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

వృశ్చికం

భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు లాభించగలవు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

ధనుస్సు

మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అభివృద్ధిని సాధించగలదు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. బంధు మిత్రులను కల్పుకొంటారు. పూర్వాషాఢ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం

ఈ దినం మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ధనిష్ఠా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

మీ ఆలోచనలు ప్రయోజనకరంగా వుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. పూర్వాభాద్రా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించటం చాలా అవసరం.

మీనం

అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ప్రయోజనకర పరిచయాలు యేర్పడతాయి. దైవకార్యాలు నెరవేరతాయి. ఉత్తరాభాద్రా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

—మహేష్

రాష్ట్రపతికి కేంద్ర ఉద్యోగుల విజ్ఞప్తి

తాత్కాలిక సహాయం కోసం

న్యూఢిల్లీ, జులై 23: మూడవ వేతన నిర్ణాయక సంఘం నివేదిక ఆగస్టు 15 నాటికి ప్రచురించాలని, ఈలోగా 1971 అక్టోబరునుండి ఉద్యోగులకు వెంటనే తాత్కాలిక సహాయం అందచేయాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి ఆందజేసిన వినతిపత్రంలో ప్రభుత్వోద్యోగుల జాతీయ సమన్వయ వారు పేర్కొన్నారు. ఈ సమన్వయ ప్రతినిధివర్గం రాష్ట్రపతిని కలుసుకున్నది. రాజధానిలో జరిగే దేశవ్యాప్త 50 వేల మంది కేంద్ర ఉద్యోగుల సంతకాలతో వినతిపత్రం సమర్పించారు.

కోర్కెల వివరాలను వేతన నిర్ణాయక సంఘానికి పంపుతామని రాష్ట్రపతి చెప్పారని పౌరం అధ్యక్షులు శ్రీ బి. ఎల్. శర్మ తెలియ చేస్తున్నారు.

ప్రజాకవి బ్రహ్మశ్రీ జాషువా

ఈనెల 24 సోమవారం కోకిల శ్రీ గుర్రం జాషువా ప్రథమ వర్ధంతి. ఆ సందర్భంలోనే ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము.
[—సం]

అతి మనోహర భావనాకాశ పతముని బాలుమాలక పల్లటీలు గొట్టి— శైశిరకుసుమ కేసరపు గుత్తిని మొత్తు మెరుగు శయ్యల మీద మేను వాల్చి— యుపవనంబులో జెమ్మలూరించు కమ్మని వ్యంగ్యవీచిక లెక్కి పరువు తెత్తి — చిరకాలమున బుట్టి చిచికిపోయిన ప్రాత భూషణంబులు చూచి మూతివిరచి కలమునాడు అని ఎలుగెత్తి చాటాడు. దేశభక్తిని ప్రబోధించాడు. ప్రకృతిలో భగవంతుణ్ణి దర్శించాడు. పెడమమ్మలను వెక్కిరించాడు. పురుషులకు కేవల భోగ్యవస్తువుగా మారిపోయిన భారత వనితలకు కర్తవ్యోపదేశం చేసాడు. వీరశిఖామణులను నోటినిండా స్తుతించాడు. పూర్వాంధ్ర వైభవాన్ని సర్మించి పులకాంకితశరీరు డయ్యాడు. దయ్యాలనూ, అమ్మవార్లనూ తరిమేశాడు. శిలువలను చూచి చిరునవ్వులు చిందించాడు. శ్మశాన తత్వాన్ని వివరించాడు.

"ముసలివాడైన బ్రహ్మకు పుట్టినారు
నలుపురు కుమారులనుట నిన్నాము గాని
పసరమున కన్న హీనుడభాగ్యుడైన
బదమకులస్థు డెవ్వరమ్మా సవిత్రి!"

అని భరత మాతను కన్నీళ్ళతో ప్రశ్నించాడు.

"ప్రతిపుల పెండ్లిచేయుటకు
వందలు వేలు వ్యయించు గాని దుః
ఖితమతులైన పేదల వ
కీరుల శూన్యములైన పాత్రలన్
మెతుకు విదుల్పదీభరిత
మేదిని యిప్పుడిమూడు కోట్ల దే
వత లెగదడ్డ దేశమున
భాగ్యవిహీనుల కొన్నుత్తు లారునే ?

అని పరిహసించాడు. కర్నుడికి జరిగిన అన్యాయాన్ని కలవరించాడు. భవభూతివలె ఏకో రసఃకరుణ ఏవ అని నమ్మి కరుణ కావ్యాలు వెలువరించాడు.

"మొగమున కక్కుగొట్టి
మసి బూసి విరాట మొనర్చు నీవుం
దెగులున కమ్మవారసుచు
తీయని పేరిడి మేకపోతులం
దగరుల జంపి రక్తమున
దాండవ కేళి యొనర్చు వెర్రికిన్
దగిన చికిత్స చేయుగల
దా? నవభారత మెన్నదేనియన్
అని వాపోయాడు.

మానసికంగా జాషువా కులమతాలకు అతీతుడు. ఆయన మానవతావాది. మానవత్వం ఆయన మతం. ఆయనది మానవ కులం. విశ్వానికి ఆనందమే పరమావధి కాదనీ, విశ్వత్యాగమే పరమ ప్రయోజనమనీ ఆయన సిద్ధాంతం, అయినప్పటికీ పడమల పాండిత్య ప్రభావకుడనున కెనవచ్చు పద్యగద్యములు, రసోదయము, స్వభావ తులత కలిగిన రచనమాత్రమే ప్రజల మనస్సును కదలించగలదనీ, కలకాలం నిలవగలదనీ ఆయన ప్రవచనం.

సమకాలిక భావకవితా ప్రభావాన్ని చాలవరకు తప్పించుకొని తాను నిర్మించుకొన్న మార్గంలో తాను నడచిన మహాకవి జాషువా. ఆయన ఎవర్నీ అనుకరించలేదు. చాలా మంది ఆయన్ని అనుకరించారు.

"వాసిని గన్న రెడ్డ పరిపాలన,
కొందల దండలన్ శిలా
శాన సంగతిన్ నిలిచి,
చచ్చియు జావదు, రెడ్డి రాణి మై
బూసిన కుంకుమంబు బసు
పుం బసలంటిన కన్నిలొండ, వే
దూసుచెల్లియై నవయు
చున్నది పండు దెచుళ్ళ పందులన్"

అని అగడాడాడు ఎవరో తెలుగు వారికి తెలుసు.

వందల కొలదీ అపూర్వములైన పద బంధాలను జాషువా కవిత్వం దేశానికి అందించింది. కీర్తిపందిన పెద్ద గేస్తురాలు పచ్చిబాలెంతరాలు నా భరతమాత, గర్భిణి వేషముల్ ఇత్యాది ప్రయోగాలు చూచి జడిసినవారు. తిలిసెట్టి రామారావు చిత్రాల కొనమూ, జాషువా పద్యాల కొనమూ ఒప్పుడు "భారతి" చదివేవారట "లోకుల రసనలే అకుబుగా వెలయునట్టి! ఎవరి కిలిల్!"

"నవసించుటకు చిన్నవిలయుమొక్కటి దక్కగడవ సేయుట కానవడను నేను—"
అలుబిడ్డలకున్నై యాస్తిపాస్తులు గూర్చ
పెడ్రలోనో పాదమిడను నేను—
నే వాచరించని నీతులు బోధించి
రాని రాగము తీయలేను నేను — సంపార యాత్రకు చాలినంతకు మించి
గుడ్డి గవ్వయు గొరుకొనను నేను—
కులమతాలు గీచుకొన్న గీతల జొచ్చి
పంజరాన గట్టువడను నేను
ని ఖిలోక మెట్లు నిర్ణయించిన నాకు
తిరుగు లేదు విశ్వ పరుడ నేను—"

అని విశ్వ మానవుడుగా ఈ ప్రజాకవి సమసమాజాదర్శనాన్ని కోరుకుంటాడు. జాషువా కవిత్వాన్ని "నిప్ అనటం ఒక దురదృష్టం. ఆయన కవిత్వాన్ని ఆస్వాదిస్తూ, అరమోడ్పు గనులతో ఆనందాన్ని కొల్లగొట్టటం పూర్వ జన్మ సంస్కార విశేషం.

ఉగాది నరసింహస్వామి.

పశ్చిమాసియా సమస్యపై ఈజిప్ట్, అమెరికా మంతనాలు

కువైట్, జులై 23 : ఈజిప్ట్, అమెరికాల మధ్య మంతనాలు జరుగుతున్నాయని, పశ్చిమాసియా సమస్యకు శాంతియుత పరిష్కారం కనుచూపు మేరలోనే వున్నదని కువైట్‌లోని అధికారవర్గాలవారు నిన్న తెలియజేశారు.

ఈ మేరకు అధికారయుతమయిన సమాచారం ఇక్కడి రాజకీయ వర్గాల వారికి అందినదని పై వర్గాలవారు చెప్పారు.

వివాదానికి సంబంధించిన అన్నివర్గాలకు సంతృప్తిని కల్గించగల సూత్రంపై ఈజిప్ట్, అమెరికాలకు మధ్య ఒక అంగీకారం కుదరగలదని తాము ఆశిస్తున్నామని వీరు అన్నారు.

అరబ్—ఇజ్రేలీ సంఘర్షణకు పరిష్కారాన్ని సాధించడంలో ఇప్పుడు అమెరికా తన పాత్రను నిర్వహించవలసిన సమయం ఆసన్నమయినదని వారు చెప్పారు.

ఆయుధాలు, మందుగుండు అవసరం : సాదెక్ ప్రకటన

ఈజిప్ట్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు అవసరమని ఈజిప్ట్ యన్ యుద్ధ వ్యవహారాల మంత్రి జనరల్ మహ్మద్ అహ్మద్ సాదెక్ నిన్న ప్రకటించారు.

సాయుధ దళాలకు అవసరమయిన అన్ని ఆయుధాలను ఈజిప్ట్ సొంత ఆయుధ పరిశ్రమలే సమకూర్చగలవని ఆయన చెప్పారు.

ఇజ్రేల్ ఆక్రమించుకొన్న భూభాగాల విముక్తిని సాధించడంకోసం ఈజిప్టు సర్వ సన్నద్ధమయివున్నదని ఆయన సాయుధ దళాలకు ఇచ్చిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

సలహాదార్లు మాత్రమే ఉపసంహరణ : సాదత్ స్పష్టీకరణ

కీరో, జులై 23 : ఈజిప్టునుంచి సోవియట్ సైనిక సిబ్బందిని బహిష్కరించడం అనేది ఒక్కు సలహాదారులకు మాత్రమే వర్తిస్తుందని, శిక్షణ గరిపేవారికి వర్తించదని ఈజిప్షియన్ అధ్యక్షుడు అన్వర్ సాదత్ స్పష్టం చేసినట్లు కిరో అనుకూల పత్రిక అల్ అహ్రామ్ నిన్న తెలియజేసింది.

మధ్య ధరా సముద్ర ప్రాంతంలో సోవియట్ నౌకలకు సౌకర్యాలు కల్పించే కొనసాగిస్తుందని కూడా శ్రీ సాదత్ చెప్పినట్లు పత్రిక పేర్కొంటుంది.

ఈజిప్ట్‌నుంచి 10 వేలమంది సోవియట్ సైనిక సలహాదారులు, నిపుణులు వెళ్లిపోతారని కూడా శ్రీ సాదత్ నిన్నటివారాన్ని పత్రిక ప్రచురించింది. ఈజిప్ట్, రష్యాల మధ్య శత్రుభావం ఏమీలేదని, సంబంధాల నిచ్చిత్తి కూడా లేదని, ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించుకొని, భవిష్యత్తులో సహకారానికి, కార్యాచరణకు ఉద్దేశించిన పథకాన్ని రూపొందించేందుకు ఈజిప్షియన్, సోవియట్ నాయకుల మధ్య సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని శ్రీ సాదత్ పేర్కొన్నారని పత్రిక తెలిపింది.

అమెరికాతో ముందుగా సంప్రతించలేదు : ఈజిప్టు సమాచారమంత్రి ప్రకటన

కయిరో, జులై 23 : రష్యన్ సైనిక సలహాదారులను పంపించి వేయాలని అధ్యక్షుడు అన్వర్ సాదత్ తీసుకున్న నిర్ణయం సోవియట్ యూనియన్‌తో సంబంధాలు బెడిసికొట్టడానికి దారితీస్తుందన్న వాదాన్ని ఈజిప్షియన్ సమాచార శాఖా మంత్రి మహ్మద్ హసన్ జయ్యత్ నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో ఖండించారు.

ఈజిప్ట్ తన నిర్ణయాన్ని గైకొనడానికి ముందు అమెరికాతో ఏవిధంగాను సంప్రతించడం జరుగలేదని ఆయన స్పష్టంచేశారు.

అమెరికా సహా అన్ని దేశాలతో మైత్రీ సంబంధాలను కలిగి వుండాలని ఈజిప్ట్ తహతహలాడుతోందని ఆయన అన్నారు. తమకు ఇష్టంచోటునుండి తాము ఆయుధాలను పొందగలమని ఆయన అన్నారు. విడిభాగాలను రష్యా సరఫరా చేయగలదని ఆయుధాల సరఫరాను కొనసాగించగలదో తాము ఆశిస్తున్నామన్నారు. అయితే రష్యా ఆధిపత్యం క్రింద తాములేమని, ఏ విదేశీపతాకం నీడలోను తాము బ్రతకదలుకోలేదని ఆయన స్పష్టం చేశారు.

రష్యన్ సైనిక సలహాదారులు ఈజిప్ట్‌లో చేరవలసిన పని ఇక ఏమీలేదని, వారికి జీతనాతాలు తెల్పుతూ, పూర్తికావాల్సిన స్వదేశానికి దూరంగా వుండటంలో అర్థంలేనిదని తాము భావించడంవల్ల వారిని పంపించివేయాలని తాము నిర్ణయించామని ఆయన వివరించారు.

మొదటి జట్టు రష్యాకు రాక

మాస్కో, జులై 23 : జిప్ట్‌నుంచి పంపివేయబడిన రష్యా సైనిక సలహాదారుల మొదటి జట్టు నిన్న స్వదేశానికి తిరిగి వచ్చినట్టు టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

మేవుల్స్, జులై 23 : ఇక్కడకు సమీపంలో నిన్న ఒక సొరంగ మార్గంలో రెండు రైళ్ళు ఢీకొనడంతో కనీసం నల్గురు మరణించారు. 100 మంది గాయపడారు.

సముద్రతీర ప్రాంతాలలో వారాంతపుసెలవు గడిపి తిరిగి వస్తున్న జనంతో రెండురైళ్ళు క్రిక్కిరిసి వున్నాయి.

5 ఏళ్ళుగా తప్పించుకు తిరుగుతున్న చిరుతపులి

వధించటానికి యు. పి. ప్రభుత్వ విశ్వప్రయత్నం

లక్నో, జులై 23 : గత అయిదు సంవత్సరాలుగా పట్టుబడకుండా తిరుగుతున్న ఒక చిరుతపులి ఇంతవరకు 51 మందిని చంపివేసినట్లు, ఈ పులిని వధించిన వారికి 2000 రూపాయలు బహుమతిని ఇవ్వగలమని ప్రభుత్వం ప్రకటించినట్లు గూడా నిన్న ఉత్తరప్రదేశ్ విధాన సభలో అడవుల శాఖ మంత్రి శ్రీ అజిత్ ప్రతాప్‌సింగ్ తెలియజేశారు.

అల్మారుజిల్లాలోనే ఈ చిరుతపులి 43 మందిని చంపివేసింది. ఈ చిరుతపులిని పట్టటానికి, చంపటానికి ఇంతవరకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గూడా మంత్రి అన్నారు.

చిరుతపులిని చంపటానికి ఢిల్లీ, మధ్యరాష్ట్ర, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్‌లనుండి పలువురు వేట గాండ్రు వచ్చి ప్రయత్నాలు చేశారని, వారిలో కొందరు ప్రాణాలు కోల్పోయారని గూడా మంత్రి తెలిపారు.

ఈ చిరుతపులిని చంపటానికి నాలుగు నెలలక్రితం ఒకపథకం తయారు చేయబడిందని, రెండు సాయుధ పోలీసు దళాలు ప్రయత్నం చేస్తున్నవని గూడా ఆయన సభ వారికి హామీ ఇచ్చారు.

శివకామి పంచదార కర్మాగారం బకాయిలు వసూలుకు చర్యలు

శాసన సభలో మంత్రి కాకాని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 23 : హైదరాబాద్‌లోని శివకామి పంచదార కర్మాగారం అప్పులు, అప్పులను గురించి ఆ కర్మాగారం స్థితిని గురించి ఒక నిపుణుల సంఘం మదింపు చేయనిదే ఆ కర్మాగారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటం సాధ్యం కాక పోవచ్చునని శాసన సభలో నిన్న వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం తెలియజేశారు.

శ్రీ వంకాసత్యనారాయణ (క) ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి మంత్రి సమాధానం చెబుతూ యీ కర్మాగారం ప్రభుత్వానికి చెరుకు ఉత్పత్తి దారులకు, యితర సంస్థలకు రు. 25.53 లక్షలు బాకీ ఉన్నట్లు తెలియ జేశారు.

శివకామి పంచదార కర్మాగారం పరిస్థితి గురించి మంత్రి తమ ప్రకటనలో యీ క్రింది విధంగా వివరించారు.

"హైదరాబాద్‌లోని శివకామి పంచదార కర్మాగారం 1969—70 లో చెరుకు ఉత్పత్తి దారులకు రు. 16 లక్షలు గాక, రు. 658969లు బాకీ వున్నారు. అయితే గౌరవ సభ్యుడు చెప్పిన రు 15 లక్షలలో టన్నుకు రు. 100లు చొప్పున ధర కడితే వచ్చే ధర అయివుంటుంది. అయితే యీ కర్మాగారం టన్నుకు రు. 100లు కాక రు. 73.70 లే చెల్లించింది.

"కేంద్రం చట్టరీత్యా నిర్ణయించిన ధర రు. 73.70 కంటే ఎక్కువ చెల్లించాలని కర్మాగారంపై పత్రికి తెచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. చెరుకు ఉత్పత్తి దారులకు చెల్లించవలసిందికాక యీ కర్మాగారం 1968—69, 1969 70 సంవత్సరాలకు కొనుపాలు పన్ను రూపంలో రు. 277951.02 పైసలు 1971 మార్చి 31వ తేదీకి వడ్డీతో సహా చెల్లించవలసి వున్నది.

"తమకు అందుతున్న చెరుకు నుండి 6.4 శాతం వరకే పంచదార లభ్యం కావటంచేత తాము రు. 50 కంటే ఎక్కువ ధర చెల్లించ నవసరం లేదని కర్మాగారం వాదించింది. అయితే యీ వాదనను చెరుకు కమిషనర్ అంగీకరించక టన్నుకు భారత ప్రభుత్వం నిర్ణయించిన ధర రు. 73—70లు చెల్లించ వలసిందిగా కర్మాగారాన్ని ఆదేశించారు.

"దరిమిలా ఏలూరు కలెక్టరు ఆదేశాల ప్రకారం టన్నుకు తూనిల్దారు 1970 ఏప్రిల్ 14వ, 1970 మే 23 వ తేదీన రు. 792905.95పై నిలువ గల పంచదార బస్తాలను అప్పు చేశారు. 1971 ఏప్రిల్ 28 తేదీన రు. 464000ల విలువ గల యంత్రాలను కూడ ఆయన అప్పు చేశారు. చెరుకు ఉత్పత్తి దారులు, కొనుగోలు పన్నుల బకాయిల వసూలు చేయటానికి తూనిల్దారు యీ చర్యలు తీసుకున్నారు. చెరుకు ఉత్పత్తి దారులకు, ప్రభుత్వానికి యీ కర్మాగారం మొత్తం రు. 936921.01 బాకీ వుండగా పై రెండు అప్పుల విలువ రు. 792905.95 పై. మాత్రమే.

"టన్నుకు రు. 73.70ం చొప్పున చెరకు ధరను నిర్ణయించటం రద్దుచేస్తూ 1966 పంచదార చెరకు(అదుపు)ఉత్తర్వులను సవాలు చేస్తూ యీ కర్మాగారం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో రెండు రిట్ దరఖాస్తులను దాఖలు చేసింది. ఈ రిట్ దరఖాస్తులలో ఆంధ్ర బ్యాంకు కూడా ఒక కక్షిదారుగా వచ్చి జప్తు చేయబడిన పంచదార బస్తాలు యిదివరకే తమ బ్యాంకుకు తాకట్టు పెట్టబడిన వని, అందుచేత యీ సమకూర్చే తమకే తొలి ప్రాధాన్యత యివ్వాలని ఆంధ్ర బ్యాంకు తమ దరఖాస్తులో పేర్కొన్నది.

"ఆంధ్ర బ్యాంకు దాఖలు చేసిన దరఖాస్తులపై హైకోర్టు తీర్పు యిస్తూ, అప్పు చేయబడిన పంచదారను విక్రయించగా వచ్చిన డబ్బును, యీ దరఖాస్తులపై తుది తీర్పు యిచ్చే వరకు, ఆంధ్రబ్యాంకులో డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఆ తరువాత యీ రెండు దరఖాస్తులను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు కొట్టి వేసింది. పంచదార అమ్మకం డబ్బుపై ఆంధ్రబ్యాంకు తమ ప్రాధాన్యతను నిరూపించు కోవలసిన అవసరం లేదని హైకోర్టు ఆదేశించింది. పంచదార చెరుకు విషయమై ఏలూరు కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కూడా హైకోర్టు న్యాయమూర్తి ఆదేశించారు.

"ఆంధ్రబ్యాంకులోగల డబ్బును తమకు బదిలీ చేయవలసిందిగా కలెక్టరు కోరగా, బ్యాంకు తిరస్కరించింది. ఆ డబ్బును కలెక్టరు బదిలీ చేయవలసిందిని బ్యాంకు ఆదేశించవలసిందిగా కోరుతూ 1971 జూన్ 11వ తేదీన హైకోర్టులో ఒక దరఖాస్తు దాఖలయింది. హైకోర్టులో న్యాయమూర్తి యిచ్చిన తీర్పుపై శివకామి పంచదార కర్మాగారం రెండు అప్పీళ్ళను దాఖలు చేసింది. కలెక్టరు డబ్బు బదలాయింపు, యీ రెండు అప్పీళ్ళపై వివాదం ఏకకాలంలో జరగాలని హైకోర్టు ఆదేశించింది.

"1972 ఏప్రిల్ 19వ తేదీన యీ అప్పీళ్ళను హైకోర్టు కొట్టివేసింది. దరిమిలా ఆంధ్రబ్యాంకులోగల పంచదార విక్రయం సొమ్ము రు. 7.13 లక్షలను తమకు బదిలీ చేయవలసిందిగా కలెక్టరు తిరిగి బ్యాంకును కోరారు. దానికి బ్యాంకు న్యాయవాది తిరస్కరించారు.

"ఈ విషయంలో ప్రభుత్వ మూడు న్యాయవాదితో సంప్రదించి తగు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టరు వ్యవసాయశాఖ డైరెక్టరును కోరారు. ఆంధ్ర బ్యాంకులోగల మొత్తాన్ని కలెక్టరుకు బదిలీ చేయవలసిందిగా కోరుతూ హైకోర్టులో దరఖాస్తు దాఖలు చేయవలసిందిగా 1972 జూలై 3వ తేదీన ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించడం జరిగింది.

"1972 జూలై 12 వ శివకామి పంచదార కర్మాగారంలోని యంత్రాలను తూపిన్నారు వేలానికి పెట్టారు. అయితే సుప్రీం కోర్టులో అప్పీలు చేయటానికి అనుమతి యివ్వవలసిందిగా కోరుతూ పంచదార కర్మాగారం హైకోర్టులో దరఖాస్తు దాఖలు చేసింది. దీనికి హైకోర్టు అనుమతి యిస్తూ తూపిన్నారు నిర్వహించదలచిన వేలాన్ని నిలిపివేసింది. వేలం చేయకుండా 1972 జూన్ 9 నుండి నాలుగు వారాలపాటు తాత్కాలిక గడువు యిచ్చింది. అయితే యీ తాత్కాలిక స్టే వేలానికి మాత్రమే వర్తిస్తుంది. కాని ఆంధ్రబ్యాంకులో గల డబ్బుకు వర్తించదు.

"సుప్రీంకోర్టులో శివకామి పంచదార సంస్థ ఒక రిట్ దాఖలు చేసినట్లు తెలియవచ్చింది. స్టే ఉత్తర్వుపై దరఖాస్తును వ్యతిరేకించవలసిందిగా ఢిల్లీలోని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదికి ఆదేశాలు జారీ అయినవి. సుప్రీంకోర్టులో రిట్ దరఖాస్తుల విచారణపై యింకా సమాచారం అందలేదు. వేసవి సెలవుల తరువాత సుప్రీం కోర్టువి యీ నెల 17వ తేదీన తెరిచారు.

సుప్రీంకోర్టులో స్టే దరఖాస్తుపై తీర్పు వచ్చిన పిమ్మట, ఆంధ్ర బ్యాంకులో గల సొమ్ము విషయమై హైకోర్టు ద్వారా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ న్యాయవాది యీ నెల 17వ తేదీన తమ అభిప్రాయం తెలిపారు. సుప్రీంకోర్టు తుది తీర్పును యీ నెల గాని, ఆగస్టు నెలలో గాని యివ్వగలదని అనుకుంటున్నాము. బ్యాంకులో గల రు. 713026.58 పైసలు సొమ్మును కలెక్టరుకు బదిలీ చేయటంపై సుప్రీం కోర్టు స్టే మంజూరు చేయక పోతే యీ సొమ్మును కలెక్టరుకు బదిలీ చేయటానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు దాఖలు చేయబడు తుంది. కర్మాగారాన్ని వేలం వేయవలసిందిగా కల

ఉద్యోగాల ప్రాంతీయకరణ ఒప్పందానికి కట్టుబాటు

(1వ పేజీ తరువాయి)

మంత్రి తెలంగాణా ప్రాంతంవారైనా తెలంగాణా ఉద్యోగులయినా ప్రభుత్వ పైఖరి మరింత కటినమైందని, మార్పు కనిపించలేదని, రాజ్యాంగాన్ని గౌరవించి అయినా తెలంగాణా ఉద్యోగులకు న్యాయం చెయ్యడం అవసరమని శ్రీ రామకృష్ణారెడ్డి అన్నారు.

శ్రీ రామకృష్ణారెడ్డి యింకా యిలా అన్నారు: "ఉద్యోగాల ప్రాంతీయీకరణ గురించి ఆంధ్ర ఉద్యోగుల సమన్వయ సంఘం ప్రతినిధులు జూలై 16వ ప్రత్యేక నిబంధనల సమావేశంలో చేసిన ప్రకటన స్వయం వ్యాఘాతంగా, గందరగోళకరంగా వున్నాయి. 1956 నవంబర్ 1వ తేదీ తర్వాత ప్రమోషన్ లున్న ఐదేళ్ల ఆంధ్ర ఉద్యోగులందరినీ వెనక్కు తీసుకోవడం ఒక్కటే తరుణోపాయమని ఒక చోటనేగాని, ప్రాంతీయీకరణను సర్వ విధాల ప్రతిఘటిస్తామని మరొక చోట వారు చెప్పారు.

"నిజానికి ఏప్రిల్ 1971 డిసెంబరులో శ్రీ బొక్కారావు (మాజీ మంత్రి), శ్రీ ఎ. నుదన్‌మోహన్ (సాంకేతిక విద్యామంత్రి), శ్రీ కోన ప్రభాకరరావు (ఎం. ఎల్. ఏ) సమక్షాన ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రాంతీయీకరణ పథకం అమలుకు ఈ క్రింది మూడు అంశాలకు తెలంగాణా, ఆంధ్ర ఉద్యోగుల సంఘాలు (గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘాలు) అంగీకరించడం జరిగింది.

"(1) శాఖాధిపతులు, సచివాలయశాఖలో 1956 నవంబర్ 1వ ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కేడర్ శక్తిని సుదీర్ఘం చేయాలి. నవంబర్ 1 తర్వాత మంజూరైన ఉద్యోగాలను రెండు ప్రాంతాలమధ్య 2.1 నిష్పత్తిలో నిర్ణయించాలి.

"(2) శాఖాధిపతి, ప్రభుత్వ కార్యదర్శి మినహా అన్ని కేడర్లలో అదనపు ఉద్యోగాలను నిర్ణయించడానికి ఉభయ ప్రాంతాలలో గల ఆంధ్ర, తెలంగాణా సిబ్బంది గురించి తెలిపే పత్రాన్ని తయారు చెయ్యాలి.

"(3) తెలంగాణాలో పని చేస్తున్న ఆంధ్ర సిబ్బందిని, ఆంధ్ర ప్రాంతంలో పని చేస్తున్న తెలంగాణా సిబ్బందిని తమ తమ ప్రాంతాలకు పంపే తత్పలితంగా ఏర్పడే ఖాళీలను ఆయా ప్రాంతాల వారితో భర్తీ చెయ్యాలి.

"తెలంగాణా ఉద్యోగులకు అనుకూలంగా వున్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాలన్నింటినీ గడచిన 15 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించిందని తిరిగి చెప్పడం అవసరం. ఈ విధమైన ఉల్లంఘనవల్ల తెలంగాణా, ఆంధ్ర సిబ్బంది విషయంలో విస్తృతమైన ప్రాంతీయ అసమానత్వం ఉత్పన్నమైంది.

"తెలంగాణా ఉద్యోగులకు అనుకూలంగా హైకోర్టు యిచ్చిన తీర్పులన్నీ అమలు కాలేదు. కాగా ఆంధ్ర సిబ్బందికి అనుకూలంగా యిచ్చిన తీర్పులన్నింటినీ వెంటనే అమలు పరిచారు. కోర్టు తీర్పులను బుద్ధిపూర్వకంగా అమలు పర్చక పోవడంతో, బాధిత తెలంగాణా ఉద్యోగులు హైకోర్టులో కోర్టు ధిక్కార పిర్యాదులు దాఖలు చెయ్యడం జరిగింది. ఈ పరిస్థితిని అధిగమించడానికి ప్రభుత్వం తెలంగాణా ఉద్యోగుల కష్ట నిష్ఠూరాలను పరిష్కరిస్తామని కోర్టులకు వాగ్దానం చెయ్యడం జరిగింది. కాని ఆ వాగ్దానాలను నెరవేర్చడం జరగలేదు.

"రాష్ట్రంలో పునర్వ్యవస్థీకరణ వల్ల దెబ్బతిన్న సిబ్బంది సర్వీసు విషయాలను పరిశీలించడానికి రాష్ట్ర, కేంద్ర సహా సంఘాలను ఏర్పాటు చెయ్యడం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ శాసనం (సకారం) ప్రభుత్వం బాధ్యత. కాని తెలంగాణా సిబ్బంది ప్రయోజనాలను భగ్నం చేసే ప్రధానోద్దేశంతో ఈ బాధ్యతలను నెరవేర్చక పోవడం జరిగింది.

"1969లో తెలంగాణాలో కమిటీని ఎదుగని స్థాయిన విప్లవం తలెత్తడంతో, తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల సిబ్బంది కష్ట నిష్ఠూరాల పరిశీలనకు రాష్ట్ర, కేంద్ర సహా సంఘాలను ప్రభుత్వం తిరిగి ఏర్పాటు చేయవలసి వచ్చింది. ఈ సంఘాలు తెలంగాణా సిబ్బందికి అనుకూలంగా చేసిన నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ దుర్భలం చేస్తూనే వచ్చింది.

"ఆంధ్ర తెలంగాణా ఉద్యోగుల పిర్యాదుల విచారణకంటూ ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయడం కాలకారణం కోసం జరిగిన పనిత్వ వేదికకాదు. మొత్తం పిర్యాదులలో నూటికి 90 పిర్యాదులను సంఘం అధికార పరిధిలోనికి రానివంటూ పరిష్కరించి వేయడం జరిగింది. తెలంగాణా సిబ్బందికి అనుకూలంగా వచ్చిన నిర్ణయాలతో చాలా వాటిని ప్రభుత్వం తిరస్కరించింది.

"కేవలం తెలంగాణా ఉద్యోగుల పిర్యాదుల విచారణకే సంఘాల నియామకం జరిగిందని ఆంధ్ర ఉద్యోగుల సంఘాల నాయకులు చేసిన ఆరోపణ పూర్తిగా నిరాధారం. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మనసరించి జారీ చేసిన ఉత్తర్వులను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చెయ్యలేదు. అంతేగాక, దొంగముల్కీ సర్టిఫికెట్లు దాఖలు చేసిన ఆంధ్ర సిబ్బంది సందర్భాన్ని ప్రాసిక్యూట్ చెయ్యడానికి జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘించడమే జరిగింది.

"1969లో తాత్కాలిక ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధం చేస్తామని శాసన సభ కిందటి సమావేశంలో ముఖ్యమంత్రి యిచ్చిన హామీ యింత వరకు రూపం ధరించలేదు. ఈ ఆలస్యానికి కారణకులెవరు? ఉన్నతాధికారులు జారీ చేసిన ఉత్తర్వుల పట్ల ప్రభుత్వానికి గౌరవంలేదని ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపట్ల అనుకోవలసి వస్తున్నది.

"సర్వీసుల ప్రాంతీయీకరణ ప్రతిపాదన లను కేంద్ర ప్రభుత్వం పరిశీలార్థం రాష్ట్ర ప్రభుత్వం పంపినట్లు శాసనసభలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన వల్ల అనుమానం తున్నది. ప్రతిపాదనల నివరాలను ఇదివరకే ఏలె ఉద్యోగుల సంఘాలకు అందు జేయడం జరగలేదు. ఈ ప్రతిపాదన లేమిటో, సుప్రీం కోర్టు విచారణలో ఉన్న ముల్కీ నిబంధనలు భంగం లేకుండా ఈ క్రింది విధంగా కోరుతున్నాము:

(1) అన్ని డైరెక్టరేట్లు, సచివాలయ శాఖల్లో (శాఖాధిపతి సహా) అన్ని సర్వీసుల ప్రాంతీయీకరణ.

(2) ప్రతి శాఖలోను పద్ధతిగా 1956 నవంబరు 1 నాటి కేడర్ శక్తిని నిర్ణయించాలి.

(3) 1956 నవంబర్ 1 తర్వాత ప్రతి శాఖలోను సమ్మిళితంగా కల్పించిన ఉద్యోగాలను 2:1 నిష్పత్తిలో కేటాయించాలి.

(4) తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలలో పని చేస్తున్న రెండు ప్రాంతాల ఉద్యోగులను తమ తమ ప్రాంతాలకు బదిలీ చేయాలి.

(5) ఇదివరలో ప్రమోషన్ నిరాకరించిన తెలంగాణా, ఉద్యోగులందరికీ మునుపటి నుంచి ప్రమోషన్లు యిచ్చి తెలంగాణాలోని ఉద్యోగాలన్నింటికీ తెలంగాణా సిబ్బంది నే నియమించాలి.

(6) ఉభయ ప్రాంతాలలో అమలు పరిచేందుకు అదనపు ఉద్యోగాలు కల్పించాలి

"ఇంతకు తగ్గిన పథకం తెలంగాణా ఉద్యోగులకు ఆమోదయోగ్యంకాదు.

ఇన్ని సంవత్సరాలుగా ఆంధ్ర ఉద్యోగులకు అన్యాయం జరిగినట్లు ఆంధ్ర ఉద్యోగుల సంఘాల నాయకులు ఆరోపించడం మితిమీరినదిగా వున్నది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి తెలంగాణా ఉద్యోగులకు అన్యాయం జరుగుతున్నట్లు రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించిన విషయం అందరికీ తెలిసినదే. 1969 లో సంభవించిన పరిణామాలన్నిటికి తెలంగాణా ఉద్యమం తెలంగాణా ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను, తెలంగాణా యువజనులకు ఉపాధి అవకాశాలు కల్పించబడక పోవడాన్ని గురించి సవివరీకరించింది. ఆంధ్ర ఉద్యోగులకు ఒక వేళ అన్యాయం జరిగిందని అనుకున్నా, ఇన్ని సంవత్సరాలుగా ఈ విషయమై ఆంధ్ర ప్రాంతంలో ఆందోళన నూచన లేవీ లేవు.

ఆంధ్ర ఉద్యోగుల సంఘాల నాయకులు వాస్తవాలు తెలుసుకుండా ఆంధ్ర ఉద్యోగులకు అన్యాయం జరిగినట్లు ఒక ఆరోపణ చేశారు. వారు సహకారశాఖ విషయం ప్రస్తావించారు. తెలంగాణా సీనియర్ ఇన్‌స్పెక్టర్ (రు. 154—275 స్కేలు) ను ఆంధ్ర సీనియర్ ఇన్‌స్పెక్టర్ (రు. 90—120 స్కేలు)తో సమానం చేశారు. మార్కెటింగ్ శాఖలో ఏలె రెండు ప్రాంతాలలోని నాన్‌గెజిటెడ్ పదవులను సమానం చేయాలన్న సూత్రం సహకారశాఖకు కూడా వర్తింప చేయాలంటే తెలంగాణా సీనియర్ ఇన్‌స్పెక్టర్‌ను కోపరేటివ్ సబ్‌రిజిస్ట్రారు(రు.150—200 స్కేలు)తో సమానం చేయాల్సి వుంది. కాని ఆ విధంగా చేయనందున తెలంగాణాలో సర్వీసుగల ఇన్‌స్పెక్టర్లు అంతా జూనియర్లు అయ్యారు. ఆంధ్రలో జూనియర్ కోపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్లు సీనియర్లయ్యారు. దీని ఫలితంగా 1970 వరకు 280 మంది ఆంధ్ర కోపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్‌లను డెప్యూటీ రిజిస్ట్రార్లుగా ప్రమోట్ చేశారు. తెలంగాణా నుంచి మాత్రం ఎవరినీ ప్రమోట్ చేయలేదు. ఈ అన్యాయాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని రాగా, కేంద్రం సహకార శాఖలో తెలంగాణా సర్వీసు సృష్టించడానికి జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి 1970 జూన్ 29 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి వ్రాసిన లేఖలో మాజీ హైదరాబాద్ సీనియర్ ఇన్‌స్పెక్టర్లు సీనియారిటీ నమీక్ష జరిపి, సహకార శాఖ సబ్‌రిజిస్ట్రార్ల వర్గాలకు వారికి తగు సీనియారిటి ఇవ్వాలని తత్ఫలితంగా వారికి డిప్యూటీ రిజిస్ట్రార్ ప్రమోషన్ అవకాశం కల్పించాలని ఆదేశించింది. తత్ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణాలోని 70 మంది సీనియర్ ఇన్‌స్పెక్టర్లు కేసుల విషయం మాత్రం సమీక్షించింది. వారిలో 43 మందికి మాత్రం ప్రమోషన్ లభించింది. మిగతా 27 మందిలో కొందరు అప్పుడే పదవీ విరమణ చేయడం, కొందరు మరణించడం జరిగింది. తెలంగాణాలో సీనియర్ ఇన్‌స్పెక్టర్లు ఇంకా 25 మంది విషయం పరిశీలన జరుపవలసి వుంది. ఏది విషయం ఖరారు చేస్తే, వీరు డిప్యూటీ రిజిస్ట్రార్లుగా ప్రమోషన్ అయ జాబితాలో వున్న 17 మంది ఆంధ్ర కోపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్ల కంటే సీనియర్లు కాగలరు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఆదేశించినట్లు నిజానా వారి విషయం కూడా పునః పరిశీలన జరుపడానికి బదులు 18 మంది కోపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్ల జాబితాను తెలంగాణా ప్రాంతంలో డిప్యూటీ రిజిస్ట్రార్లుగా ప్రమోట్ చేయడానికి ఖరారు చేసింది. వీరిలో 17 మంది ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారు.

గత 15 సంవత్సరాలుగా తెలంగాణా సిబ్బందికి అన్యాయాలు జరుగుతున్నట్లు నిరూపించడానికి వివిధ శాఖల వారిగా అధిక ఉదాహరణలు వున్నాయి. ప్రస్తుతం పెద్ద ఉద్యోగాలలో వున్న ఆంధ్ర ఉద్యోగులు క్రమ ప్రమోషన్‌లను విడిచి పెట్టి, ఇన్ని సంవత్సరాలుగా తాము పొందిన మొత్తం ప్రభుత్వానికి వాపసు చేయడానికి ఆంధ్ర ఉద్యోగుల సంఘాలు అంగీకరిస్తే, పై అన్యాయాలను గురించి అన్ని లెక్కలతో మేము జాబితాలు బుజువు చేయడానికి సిద్ధంగా వున్నాము. అయినా ప్రజలకు తెలియడం కోసం కొన్ని ఉదాహరణలను మేము ఇస్తున్నాము.

సచివాలయం: సచివాలయంలో ఆంధ్రకు చెందిన పారా తగ్గించబడిన ప్రొఫెషనల్ పురుషుల్లో దృష్టిలో పెటుకుని ప్రభుత్వం ఆంధ్ర— తెలంగాణా— ఆంధ్ర నిబంధనలు ప్రవేశ పెట్టింది. పైగా సీనియారిటీ విషయంలో కూడా ప్రభుత్వం ఆంధ్ర ఉద్యోగుల విషయంలో తొందరపాటుతో వారు తాత్కాలికంగా నియమించబడిన కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకొన్నది కాని తెలంగాణా ఉద్యోగులకు మాత్రం ఆ ఉన్నత పదవిలో పరుగున కొనసాగిన కాలాన్ని మాత్రమే పరిగణించింది. కేంద్ర ప్రభుత్వం ఈ నిబంధనలను అంగీకరించలేదు. మైసూరు ప్రభుత్వం కూడా పరుగున పదవిలో కొనసాగిన కాలాన్ని పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నది.

పై నిబంధనలకు సీనియర్ ఉద్యోగులు సచివాలయంలోనే కాక, ఇతర శాఖలలో కూడా ప్రమోషన్ అవకాశాలు దెబ్బతిన్నారు.

రెండు ప్రాంతాలలోని ఉద్యోగాలను సమానం చేయటానికి, కామన్ గ్రేడేషన్ లిస్టులను తయారు చేయటానికి భారత ప్రభుత్వం (1) ఉద్యోగ స్వభావ స్వరూపం, (2) ఉద్యోగం బాధ్యతలు (3) అర్హతలు, (4) జీతం గురించి కొన్ని నియమాలు రూపొందించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం అన్నిశాఖలోని అన్ని ఉద్యోగాలకు యీ నియమావళిని ఒకేరీతిగా అమలు జరుపలేదు. ఒక్కొక్క శాఖ ఒక్కొక్కరకంగా ఆంధ్ర ప్రాంతం ఉద్యోగులకు అనుకూలంగా ఉండే విధంగా పై నిబంధనలలో దేనినో ఒకదానిని అమలు జరుపుతున్నది. నాలుగు నిబంధనలను విస్మరించి రెండు ప్రాంతాలలోని ఉద్యోగాలను సమానం చేసిన ఉదంతాలు అనేకం ఉన్నాయి.

కొన్ని ఉదాహరణలు: మార్కెటింగ్ శాఖలో ముఖ్యమైన తెలంగాణా ప్రాంతం మార్కెటింగ్ సూపరింటెండెంట్ (స్కేలు 190—340)ను ఆంధ్ర ప్రాంతంలోని మార్కెటింగ్ అసిస్టెంటు(స్కేలు 100—200)తో సమానం చేశారు. ఈ రెండు ఉద్యోగాలు నాన్‌గెజిటెడ్ స్థాయిలో అత్యున్నతమైనవని కారణం చెప్పారు. అయితే ఇలా నాన్ గెజిటెడ్ స్థాయిలోని అత్యున్నత ఉద్యోగాలను సమానం చేయాలన్న సూత్రం సహకార శాఖలో అమలు జరుపలేదు.

సహకార శాఖలో తెలంగాణాలో అత్యున్నత నాన్‌గెజిటెడ్ ఉద్యోగం సీనియర్ యిన్‌స్పెక్టర్ (స్కేలు 154—275) దానిని ఆంధ్రప్రాంతంలోని సహకార శాఖలో అత్యున్నత నాన్ గెజిటెడ్ ఉద్యోగమైన సబ్—రిజిస్ట్రారులో సమానం చేయకుండా ఆంధ్ర ప్రాంతంలోని సీనియర్ ఇన్‌స్పెక్టర్ (స్కేలు 90—120) సమానం చేశారు.

అటవీ శాఖలో తెలంగాణా కన్సర్వేటర్ లను (స్కేలు 600—1000) అసిస్టెంటు కన్సర్వేటర్‌లను (స్కేలు 300—600) ఆంధ్రలోని అసిస్టెంటు కన్సర్వేటర్ల(300—700) తో సమానం చేశారు. ఇది ఏ విధంగా చూసినా న్యాయం, సమానత్వ సూత్రాలకు విరుద్ధం.

రెవిన్యూశాఖలో ఆంధ్రలోని నాన్‌గెజిటెడ్ తహసిల్దారు (200—300)ను తెలంగాణాలోని గెజిటెడ్ తహసిల్దారు (250—450) సమానం చేశారు. ఈ రెండు ఉద్యోగాలపేర్లు ఒకటే కాబట్టి యిలా చేసినట్లు చెప్పారు. అయితే యిలా పేర్లు ఒకటే అయినా ఎంటమాలజిస్టు ఉద్యోగాల విషయంలో వర్తింప చేయలేదు. ఆంధ్రలోని గెజిటెడ్ ఎంటమాలజిస్టులను తెలంగాణాలోని నాన్ గెజిటెడ్ ఎంటమాలజిస్టులతో సమానం చేయక, ఆంధ్ర ఎంటమాలజిస్టుల ఉద్యోగాలను ప్రత్యేక స్థాయిలో ఉంచుతూ జి. ఒ. ఎం. ఎస్. నెం. 1161 (జి. ఎ. డి)(తెది3—2—62)ను జారీ చేశారు.

ప్రమోషన్‌లు

ప్రమోషన్‌ల విషయంలో కూడా తెలంగాణా ఉద్యోగులకు అన్యాయాలు జరిగాయి. ఉదాహరణకు రెవిన్యూ శాఖలో 1956నవంబర్ 1వ తేదీన సీనియారిటీ జాబితాలోగల ఆంధ్ర తహసిల్దారులను 255 నుండి 257, 259, 261, 262, 267, 271 273, 274 నెంబర్‌లు గలవారికి డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్‌లు యిచ్చారు. జాబితాలో గల తెలంగాణా తహసిల్దార్లలో 101 102, 120, 122, 125 నుండి 143, 159 నుండి 169 నెంబర్‌లను విస్మరించి ఆంధ్ర తహసిల్దార్లకు ప్రమోషన్‌లు ఇచ్చారు.

ఇది మాత్రమే గాక వుండుమిట కారం పల్లనట్లుగా 8 నుండి 12 ఏళ్లుగా తాత్కాలిక డిప్యూటీ కలెక్టర్లుగా పనిచేస్తున్న తెలంగాణా అధికారులను విస్మరించి జూనియర్ ఆంధ్ర తహసిల్దార్‌లను ఐ.ఎ.ఎస్. స్థాయికి ప్రమోట్ చేశారు.

విద్యుచ్ఛక్తి శాఖలో సీనియారిటీ జాబితాలోని 12 నుండి 20, 22 నుండి 27, 30 నుండి 34, 40 నుండి 44, 50 నుండి 56 వరకు గల ఆంధ్రకు చెందిన జూనియర్ డిప్యూటీ చీఫ్ ఎకౌంటెంట్లకు చీఫ్‌ఎకౌంటెంట్లుగా ప్రమోషన్ యిచ్చారు. ఈ ప్రమోషన్‌లు యివ్వటంలో సీనియారిటీ జాబితాలోని తెలంగాణా ప్రాంతానికి చెందిన 2, 8, 10, 35 నుండి 37 వరకు గల ఉద్యోగులను విస్మరించారు. ఇదే కాకుండా 75 శాతం ఆంధ్ర ఎకౌంటెంట్లు, యింకా తెలంగాణాలో పని చేస్తున్నారు. ఒక కార్యక్రమం ప్రకారం వీరిని ఆంధ్రకు బదిలీ చేస్తామని విద్యుత్ మండలి మాజీ కార్యదర్శి హామీ యిచ్చినా, ఆ హామీని యింత వరకు అమలు చేయలేదు.

ఖమ్మంలో కొత్తపోస్టల్ డివిజన్ ఆఫీసుకు ఈ నెల 12న మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ ఎన్. జి. కె. రెడ్డి, ఆంధ్ర సర్కిల్ పి. ఎం. జి. రెడ్డి అధ్యక్షోపన్యాసం చేశారు. (పైకి కూర్చుని నిలబడివున్నవారు) జిల్లాకలక్టరు శ్రీ జి. ఆర్. పార్థసారథి, రివెన్యూబోర్డు సభ్యులు శ్రీ ఎన్. కె. సిన్హాను కూడా వేదికపై చూడవచ్చు.

అస్సాంను తిరిగి వరద ప్రమాదం: ఉత్తరాదిన నదీ ప్రవాహాల ఉధృతి

గౌహతి, జూలై 23: బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల ఎగువ పరీవాహక ప్రాంతాలలో భారీ వర్షాలు పడినందున, వాటి నీటి మట్టాలు త్వరత్వరగా హెచ్చిపోతూ, రాష్ట్రానికి రెండవసారి వరదం తాకిడి సోకే ప్రమాదాన్ని సూచిస్తున్నాయి.

ఎగువ అస్సాంలోని డిబ్రుఘర్ వద్ద బ్రహ్మపుత్రానది నీటిమట్టం ప్రమాద స్థాయిని మించి 30.48 సెంటీ మీటర్లు పెరిగిందని యిక్కడ అధికార పూర్వకంగా వార్తలు అందాయి. డిబ్రుఘర్ వద్ద బ్రహ్మపుత్రానది నీటిమట్టం గడచిన వారంలోపు ప్రమాద స్థాయికి మించేవున్నది.

బీహారులో నదుల నీటి మట్టాల పెరుగుదల

కోసీనది నీటిమట్టం మొన్న తగ్గుముఖం పట్టినప్పటికీ, నిన్న అర్ధరాత్రి నుంచి నదినీటిమట్టం తిరిగి పెరగడం ప్రారంభమైందని, నీటిమట్టం ప్రమాద స్థాయికన్నా అయిదు సెంటీ మీటర్లు మాత్రమే తక్కువ వున్నదని నిన్న పాట్నా వార్తలు అందాయి.

గంగానదితో సహా ఉత్తర బీహార్‌లోని అన్ని నదుల నీటిమట్టాలు పెరుగుతూనే వున్నాయి. పాట్నా వద్ద గంగానది నీటి మట్టం నిన్న ప్రమాద స్థాయికన్నా 1.7 సెంటీ మీటర్లు తక్కువ వున్నది.

అయితే దక్షిణ బీహార్‌లోని నదుల నీటి మట్టాలు తగ్గుముఖం పట్టాయి.

ఉత్తర బెంగాల్‌లో

తిస్తానది నీటిమట్టం పెరుగుతూన్నందున ఉత్తర బెంగాల్‌లోని జల్పాయ్‌గురి కూచ్‌బీహార్ జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో నిన్న వరద హెచ్చరిక చేయబడింది.

బీహార్‌లో భూటాహి బాలన్ నదికి వరద

12 గ్రామాలు జలమయం

గోగర్‌డిహా, జూలై 23: వరదలతో పరవళ్లు త్రొక్కుతున్న భూటాహి బాలన్‌నది, దర్భాంగాజిలా లోని గోగర్‌డిహా బాక్‌లో సుమారు 12 గ్రామాలను జలమయం చేసింది.

పూల్‌పారాస్—మురకీ మధ్యగల పి. డబ్ల్యు. డి. రోడ్డు, పూల్‌పారాస్—జిరహియాల మధ్య బల్లాపోర్డు రోడ్డు వరద నీటిలో మునిగిపోయాయి.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.05 మ. 12.30 సా. 7.05 ఆంగ్లంలో వార్తలు: ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00 సా. 6.00 రా. 9.00.

మంగళవారం జులై 25

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్య గోష్ఠి 6.55 పాడి—పంటలు 7.15 ఏణ 7.45 ఈపాట నెర్వుకుందాం 8.20 విజయవాడ వారి

మ. 11.45 ఉన్నత పాటశాలలకు 12.05 గానమధ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 చిత్రసీమ 1.30 మనితావాణి

సా. 5.30 వీణ 6.05 ప్రాంతీయ వార్తలు 7.00 కథానిక 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.45 లలిత సంగీతం 8.15 చిత్రసీమ 8.30 ఆయివిన్యాసం 8.45 సీరియల్ నాటిక 9.15 విజయవాడ వారి 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 7.02 కార్యక్రమావళి 7.05 లలిత సంగీతం 7.20 ముఖాముఖి 7.30 ఫిల్మిగాథ 7.50 విద్యార్థి లోకం 8.10 హిందూస్థానీ సంగీతం 8.25 చిత్రసీమ 9.00 హిందూస్థానీ సంగీతం

మ. 2.00 హిందూస్థానీ సంగీతం 2.20 ఫిల్మిగానే

సా. 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.10 రంగుల తెర 6.40 ఫిల్మిగానే 7.05 కర్ణాటక సంగీతం 7.50 క్రీడాలోకం 8.25 సుగం సంగీత్ 9.00 నైరంగ్ 9.30 హిందూస్థానీ సంగీతం 9.45 నైరంగ్ 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రబోధ గీతాలు 7.15 లయవిన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీత శిక్షణ 8.20 ఎ. జి. గురుస్వామి: వయొలిన్

మ. 11.45 ఉన్నతపాటశాలలకు 12.05 ఎ. జి. గురుస్వామి వయొలిన్ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 వసిడింపులు 1.20 చిత్రతరంగిణి 1.30 మనితావాణి

సా. 5.30 హైదరాబాద్ వారి 5.55 స్థానిక ప్రకటనలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కల్పలత 6.55 కబుర్లు 7.15 సంటీమలు 7.45 యువభారతి 9.15 వోలేటి వెంకటేశ్వర్లు 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ

(416.7 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.35 ఎమ్. ఎస్. వసంతకుమారి 7.25 పెల్లిసై 7.45 సేలం డి. వెల్లం అయ్యంగార్ 9.04 చిత్రగానం

మ. 11.30 పాటశాలలకు 11.50 వాద్య సంగీతం 12.04 గాత్రం 12.50 పెల్లిసై 1.30 చిత్రగానం 2.10 వాద్య గోష్ఠి 3.04 పెల్లిసై

సా. 5.00 ప్రకటనలు 6.45 చిత్రగానం 8.04 రాగం, తానం, పల్లవి 9.30 పుణ్యభూమి—సినిమా 10.30 హిందూస్థానీ సంగీతం 11 04 ప్రసార సమాప్తి.

ఎగుమతిదారుల డైరెక్టరీ: రాష్ట్ర ప్రభుత్వం తయారీ

హైదరాబాద్, జూలై 23: రాష్ట్రంలోని ఉత్పత్తి సంస్థలు, ఉత్పత్తిదారులు తమ సరుకులు ఎగుమతి చేసుకొనటానికి తోడ్పడే విధంగా "ఎగుమతిదారుల డైరెక్టరీ" గ్రంథాన్ని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య ఎగుమతి శాఖ తయారు చేస్తున్నది.

రాష్ట్రంలోని ఉత్పత్తి సంస్థలు, ఉత్పత్తిదారులు యీ శాఖకు ఉత్తరాలు వ్రాసి తమ వివరాలను యీ డైరెక్టరీలో ప్రచురించేటట్లు చేయవచ్చును, లేదా జిల్లాలోని అసిస్టెంటు డైరెక్టర్‌లకు వ్రాయవచ్చును. వివరాలను 1972 ఆగస్టు 31 లోగా పంపవలసి వున్నది.

—:o:—

శ్రీ గోవిందరాజన్ తిరుపతి దేవస్థానం కార్య నిర్వాహకోద్యోగిగా నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 23: పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ గోవిందరాజన్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహకోద్యోగిగా ఉన్న శ్రీ చంద్రమౌళిరెడ్డిని సచివాలయంలో ప్రణాళికా శాఖ ఉప కార్యదర్శిగా నియమించారు.

పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టర్‌గా కరీంనగర్ జిల్లా కలెక్టరు శ్రీ సుబ్రహ్మణ్యాన్ని వేశారు.

మోమోటి రకం కాఫీలపై విప్లవం రానుంది!

స్పెషల్ కాఫీ మాత్రమే కాఫీలనిలడగండి

ప్రత్యేక శ్రద్ధ నిస్తుంది

ఇది చిక్కనైన సంతుష్టికరమైన కాఫీ. దక్షిణాదిలోని కాఫీప్రియుల రుచికి అనుగుణ్యంగా ప్రత్యేకంగా తయారుచేయబడినది.

ప్రత్యేక మైన యగ

చిక్కనైన మంచి కాఫీకి అర్ధ చెంచా పొడి చాలు. మీ కప్పులో నల్లని ఎక్కువ సంతృప్తి నిచ్చే కాఫీ తయారవుతుంది.

ప్రత్యేక మైన వాసన

తాజాగా సువాసన రుచిపోకుండా భద్రపరచటానికి మనదేశంలో రికరి ప్రప్రథమంగా ముందడుగు వేసింది. తేలికగా తెరవగల ప్లాస్టిక్ మూతతో లోపల "సేఫ్టీ సీలు వున్న" రికరి లభ్యమవుతుంది.

నేడు లభించే సీసాలన్నిటికన్న అధునికమైనది.



ధర Rs.2.87 ఇతర పన్నులు అదనం

కత్తిది! అధికస్ట్రాంగ్

రికరి.

ఇన్‌స్టంట్

ఇది ప్రత్యేక మైనది! ఇది నెస్‌కాఫే వారుతయారు చేసినది

ACIL-R-844-TEL 8

ప్రియమైన బాబ్జీకు,
నాకిద్దే బ్బన్నయ్య బొమ్మ నిండి పోయుంది. రేపు నన్నుబాబ్జీ అయ్య బ్బాయికు చూళ్ళ పోయుడానికి తోసు కెళ్తున్నాను. నా అక్కౌంటులో ఉన్నవి రూ 16 రూపాయలు పంపేసాను. మరి నీ సంగతి? నా బొమ్మకు అతకేసి నట్టుంట్లా డబ్బులు స్తాను. ఉంటా ఎంతోసేపు దాగా ఉంటుంది. డబ్బు కూడ పెట్టుడం మంచిదని అమ్మ అంటుంది. నీ బొమ్మకు నాయుడ్డులు నీ నేస్తం గిడ్డు

ది ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్



FDS AD 1748 TE

నొప్పులు, బాధలు, నివారణమందు!

మీ నొప్పులు, బాధలకు అమోఘమైన మందు ఏమిటో తెలుసా? దత్తపుత్రుడు చిత్రం చూసి మరదలి చేత ఆ విధంగా కౌగిలి పెట్టించుకొంది!

లక్ష్మీరిలీస్



పాపిష్టి ధనంకోసం! తన తల్లితో సమానమయిన వదినగారి మానాన్ని హరించాడు, సోదరుడిని హత్య గావించాడు, నట్టునున్న యిల్లాలని బలవంతపు చేశాడు, తన్నుకొడుకు జన్మదినోత్సవ జరుపుతూ జరుపుతూ చేసిన సరూపం రాక్షస డెలాగైనాడు చూడండి!

కోడలు పిల్ల

లక్ష్మి ఫిలింస్ రిలీజ్

ఈగలు బొద్దింకలను చంపుటకు ట్యూగాన్ నమ్మి వాడండి

ట్యూగాన్ ఈగలను బొద్దింకలను ఆకర్షించి వెంటనే వాటిని చంపుతుంది

...ఇది శక్తివంతమైనది

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారకమందులు

4/9621/72)

రిగ్ హామర్ల తయారీకి రు. 70 వేల గ్రాంటు

శాసనసభలో మంజూరుపై సభ్యుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 23: రిగ్ హామర్లు తయారు చేయడానికి వ్యవసాయ పరిశ్రమల సంస్థ రాజధానికి చెందిన పీటర్ వుడ్స్ అనే క్రైస్తవ మత గురువుకు రు. 70వేల గ్రాంటు యివ్వడం పై నిన్న శాసన సభలో అన్ని పక్షాలకు చెందిన పలువురు సభ్యులు నిశితంగా విమర్శించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఇందును గురించి ప్రశ్న వచ్చినప్పుడు ఈ వ్యక్తి కార్పొరేషన్ నుండి డబ్బుతీసుకుని ఇప్పటికి చాలాకాలం అయినా ఇంతవరకు ఆ గ్రాంటు మంజూరు చేయడంలోని ఉద్దేశ్యాన్ని నేర వేర్చకపోవడంలోని ఆంతర్యాన్ని గూర్చి సభ్యులు పదే పదే ప్రస్తావించారు. ప్రభుత్వం ఎవరికి బడితే వారికి ఈ విధంగా ప్రజలసొమ్ము యిచ్చి వేయడం సబబుగా లేదని వారు విమర్శించారు.

వ్యవసాయ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు యిందుకు జవాబిస్తూ 1969 లో ఈ గ్రాంటు యివ్వబడిందని 1970 లో ఆయన అన్న ప్రకారం ఒక యంత్రం కొనుగోలు చేసుకుని వచ్చి పని ప్రారంభించారని మంత్రి అన్నారు. శ్రీ బి. రత్నసభాపతి (స్వ.తె. ప్ర. స.) దేశంలో అనేక మంది సాంకేతిక నిపుణులు ఉండగా ప్రభుత్వం ఈయన ఒక్కరికే యివ్వడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇదివరకు ఈ విధంగా గ్రాంటులు యిచ్చిన సందర్భాలు వున్నవా అని ఆయన అడిగారు. ఆయన పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకోకుండా డబ్బు యిచ్చినందుకు శ్రీ రత్నసభాపతి, శ్రీమతి జె. ఈశ్వరీబాయ్(రిపబ్లికన్) గట్టిగా అభ్యంతరం తెలిపారు.

ఈ వ్యక్తి సంజీవరెడ్డినగర్‌లో వున్న నీటివనరుల సంస్థ డైరెక్టర్ అని, ఆయనకు రిగ్ హామరుల నిర్వహణలో చాలా అనుభవం సాంకేతిక నైపుణ్యం ఉన్నదని, రిగ్ హామర్లు దేశంలో మొదటిసారిగా ఈయన ప్రవేశ పెట్టదలిచారని, వేరేవిధంగాను పగులగొట్టడానికి పీలులేనంతటి గట్టి ప్రాంతాలలో ఈ రిగ్ హామర్‌పని చేస్తుందని మంత్రి అన్నారు.

అదేగాక శ్రీ పీటర్ ఉడ్సుకు మొత్తం డబ్బు విడుదల చేయలేదని, ముందుగా రెండు సార్లుగా చిన్న మొత్తం మాత్రం యివ్వడం జరిగిందని శ్రీ మాణిక్‌రావు వివరించారు.

ఈ గ్రాంటు మంజూరు చేయడానికి వెనుక చాలా కుంభకోణం ఉందనే అనుమానం పలువురు సభ్యులు వెలిబుచ్చారు. శ్రీ కొండాలక్ష్మణ్ (కాం) శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ (క) శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ ప్రభృతులు యిందుకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు గ్రాంటు యివ్వడానికి ప్రాతిపదికగా పెట్టుకున్న నిబంధనలు, మొదలయినవాటికి సంబంధించిన కాగితాలు అన్ని సభకు సమర్పించాలని వారు వాదించగా మంత్రి అందుకు అంగీకరించారు.

కర్నూలు, జులై 23: కర్నూలు జిల్లా స్థానిక సంస్థలమండి శాసన మండలికి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన శ్రీ కె.ఇ. మాదన్నకు జిల్లా, పట్టణ కాంగ్రెసు సంఘాలు 3వ తేదిన శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన గొప్ప సన్మానం చేశారు.

పాలాది రామయ్య, ఎస్. రామలింగయ్య, వై. వి. సుబ్బయ్య నాయుడు పి. జి. సత్యనారాయణ. ఉప్పెపల్లి గిడ్డయ్య ఇంకాతరి తరులు ప్రసంగించారు. (స్వ.వి.)

హైదరాబాద్ సర్కిల్ స్టేట్‌బ్యాంకి డిప్యూటీ సెక్రటరీ శ్రీ వంబియార్ ఇబ్రహీం పట్నంలో రైతులు కూరగాయలు పండించే పథకానికి ప్రారంభోత్సవం చేశారు. వేదికపైన ఆ బ్యాంకి విజయవాడ ఏజంటు శ్రీ సుబ్బారావు, సభాధ్యక్షులు శ్రీ మల్లెల పద్మనాభరావుగార్లను వేదికపై చూడవచ్చు.

తూర్పుగోదావరిలో కుటుంబనియంత్రణ

ట్యూబెక్టమి పట్ల ఆసక్తి

కాకినాడ, జులై 23: తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైనప్పటి నుండి 1972 మార్చి ఆఖరువరకు తూర్పుగోదావరి జిల్లాలో 128355 స్టెర్లైజేషను చికిత్సలు జరిగాయి. 1971 జనాభా లెక్కలనుపరించి ఈ జిల్లా జనాభా 3087262.

ఒక స్టెర్లైజేషన్ వల్ల 1.5 జననాలు నిరోధింపబడుతాయని కేంద్ర కుటుంబ నియంత్రణ సంస్థ పరిశీలనలో తేలింది అని డా. అగర్వాల్ చెప్పారు.

ఒక్కొక్క జననాన్ని అరికట్టడం వల్ల పొదుపు పెంచడానికి అయే మూడు వేల రూపాయలు పొదుపు అవుతుంది. పైన పేర్కొన్న కాలంలో 190 వేలకు పైగా జననాలను అరికట్టడం జరిగింది. ఆ విధంగా ఆ జిల్లాలో 57 కోట్ల రూపాయలను పొదుపు చేయడం జరిగింది.

1971— 72 లో తూర్పు గోదావరి జిల్లాలో 23184 స్టెర్లైజేషనులు చేశారు. ట్యూబెక్టమీల పట్ల ఆసక్తి పెరుగుతున్నది.

రాష్ట్రంలో తెలంగాణా ఉద్యోగుల పరిస్థితి

ప్రధానివద్దకు ఉద్యోగ సమాఖ్య రాయబారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 23: ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ఉద్యోగుల పరిస్థితి గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి వివరించటానికి తెలంగాణా ఉద్యోగుల సంఘాల సమాఖ్య ప్రతినిధి వర్గం ప్రధానిని కలుసుకుంటుంది.

ప్రధాని ఈ నెల 26 వ తేదీన హైదరాబాద్ వచ్చినప్పుడు తాము కలుసుకునేందుకు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఆర్.బి. మూలి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు లేఖలు వ్రాశారు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

కొత్త సీరియల్స్‌తో, తాజా సినీ వార్తలతో, వ్యంగ్య చిత్రాలతో, అనేక క్రొత్త శీర్షికలతో ఆకర్షణీయంగా వెలువడుతోంది తప్పక చదవండి

ఆరోగ్యంగా వుండేం సుకుమార్గదర్శకులు

డా రాయ్ Govt. Regd. సిక్స్ స్పెషలిస్ట్

(ఆయుర్వేద వైద్య నిపుణులు) సంప్రదించు వేళలు: ఉ.8-1, సా.4-9.30

రాయ్ మెడికల్ హాల్

బందరు రోడ్డు, విజయవాడ-3

ఫోన్ : 74658

జూలై 28 మ్యాటినీతో ప్రారంభం!



మనానికి! ప్రేమానురాగాలున్నై! అది బిడ్డల్ని సేవిస్తుంది! పెద్దల్ని గౌరవిస్తుంది! సంసారాన్నే స్వర్గం చేస్తుంది!

మహేశ్వరి ఫిలిమ్స్ సమర్పించు దేవర్ సినిమా

ప్రాణస్నేహితులు

ఉత్కృష్టమైన కలర్

దర్శకత్వం ఎమ్.ఎ.తిరుమలగం సంగీతం కె.వి.మహాదేవన్, సామర్థి

అక్షరాల్లో వర్ణనే

ANNAPURNA

హరిజనుల వ్యవసాయ సంఘం

నల్గొండ జిల్లా గ్రామంలో ఏర్పాటు

నల్గొండ, జులై 23: నల్గొండ జిల్లా దొండుగుల గ్రామంలోహరిజనులకు సంయుక్త వ్యవసాయదారుల సంఘం ఏర్పాటయింది. సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ ఆ గ్రామాన్ని గతవారం సందర్శించారు. ఆ సంఘంలో 93 హరిజన కుటుంబాలు రు ఉన్నారు. వారికి సేద్యంకోసం ప్రభుత్వంవారు 151 ఎకరాలు ఇచ్చారు.

అధిక ఫలసాయాన్నిచ్చే వరి, స్వర్ణ జొన్న, అరుణ—ఆముదం పైరులు వేయడానికి సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ పదివేల రూపాయలు మంజూరు చేశారు. ప్రాజెక్టు అధికారి సంఘంకు ఒక ఆయిల్ ఇంజనును యిచ్చారు. కొన్ని నాగళ్లు దుక్కిటెద్దులు కూడా యిస్తామని కూడా ఆయన అన్నారు. ఇరిగేషన్‌ను కింద ఎక్కువ భూమి సాగు రావడానికి ఒక ఉమ్మడి బావిని కూడా మంజూరు చేశారు.

చీరాలకు మంచినీటి పంపులు

మునిసిపల్ చైర్మన్ వివరణ

చీరాల, జూలై 23: "చీరాల పట్టణానికి రక్షిత నీటి సరఫరా పథకం సత్వరమే అమలు పరచడానికి ప్రభుత్వం ఉద్యోగులతో సంప్రదిస్తున్నట్లు శాసనమండలి సభ్యులు, మున్సిపల్ చైర్మన్ శ్రీ వడ్డె నాగేశ్వరరావు తెలియజేశారు. నిలచిపోయిన మురుగు నీటి కార్యక్రమాలు పూర్తి చేయించటకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు కూడా పేర్కొన్నారు.

శ్రీ నాగేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసన సభ పార్టీ కార్యదర్శిగా నియుక్తులైన సందర్భంగా వివిధ వ్యాపార సంస్థలు, స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ సంఘ సభలో సన్మానం చేశారు. శాసన సభ్యులు శ్రీ జి. కోటయ్యను కూడా సన్మానించారు.

ఈ సన్మానసభకు రోడ్డు రవాణా సంస్థ డిపో మేనేజరు శ్రీ బి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

చీరాల పట్టణ అవసరాలను గుర్తు చేస్తూ ముఖ్యంగా వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ శ్రీయుతులు కోట గోవిందరాజులు, కొత్త వెంకయ్య, వై. సత్యనారాయణ, పర్చూరులను వెంకటేశ్వరరావు, నాళం రామచంద్రరావులు ప్రసంగించారు.

స్థానిక ప్రభుత్వ స్కూల్ కళాశాలకు కావలసిన భవన నిర్మాణానికి కృషి చేస్తానని శ్రీ కోటయ్య తన సమాధానంతో తెలియజేశారు.

శ్రీ శ్రీరాం జన్మాష్టమి పండుగ సమర్పణ గావించారు. (స్వ.వి.)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada. Editor: S. Radha Krishna Vijayawada.

Phone: 75667 & 75226.

బ్రూ ప్రజాదరణ పొందడానికి కారణం?

"ఒక్క బ్రూ మాత్రమే స్ట్రాంగ్ మరియు కాఫీ రుచి కలిగియున్నది"

బ్రూ-సరసమైన ధరకు దొరికే, స్ట్రాంగ్ ఇన్‌స్టంట్ కాఫీ.

OBM 2582B/1 TEL



విజయ దీప్తి

దావరిన్ పెరీన్ కాటన్ షర్టింగులు

రాంపన్ అండ్ మెట్రాస్ పెరీన్ కాటన్ షర్టింగులు

దావణిగేరో బట్టలు

Thomas/dcm/4/72 tel